Sweken
WE ARE HIRING !!
➢ NET Developers
➢ Data Entry
INTERESTED CANDIDATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 151 విశాఖపట్నం, 26 మార్చి 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మెగా డీఎస్సీ ముహూర్తం ఖరారు

- వచ్చే నెల మొదటి వారంలోనే నోటిఫికేషన్
- పాఠశాలల ప్రారంభం నాటికి నియామకాలు
- మే నెలలో తల్లికి వందనం
- కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి, విశాఖ సమాచారమ్: ఏప్రిల్ మొదటి వారంలో ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగులు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలకపాత్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సూచించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తరువాయి 2లో..

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమక్షంలో జరుగుతున్న మూడో విడత కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ఇమ్రాన్‌ను విడుదల చేయాలి

పాక్ ఆర్మీచీఫ్ వీసా బ్యాన్... అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు

2 లో..

మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు?

2 లో..

43 ఏళ్ల వయసులోనూ ధోని మ్యాజిక్

టీ20 అంటే కుర్రాళ్ల ఆట. అందులో 40 ఏళ్లు పైబడిన ఆటగాళ్లు ఆడడమే అరుదు. కానీ 44వ పడికి చేరుకుపుతూ కుర్రాళ్లను మించిన చురుకుదనంతో ప్రత్యేకతను చాటుకుంటున్నాడు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని.

-వివరాలు 8లో

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

ముగ్గురు మావోయిస్టులు మృతి

దంతెవాడ : ఛత్తీస్‌గఢ్ మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. మంగళవారం దంతెవాడ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపుర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అబుఝీప్రాంతంలో నక్సల్స్ సమ్మిళనల్లు సమాచారం అందింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు ఉదయం నుంచి అడవుల్లో యాంటీ-నక్సల్స్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈక్రమంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసు అధికారులు తెలిపారు.

ఘటనా స్థలంలో మూడు మృత దేహాలతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. మార్చి 20న భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన సంగతి తెలిసిందే. బీజాపుర్-కాంకెర్ జిల్లాల్లో జరిగిన కాల్పుల్లో... (మిగతా 2లో)

ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం

మంత్రి నారాయణ

అమరావతి, (విశాఖ సమాచారమ్): రాజధాని అమరావతిలో మంగళవారం మంత్రి నారాయణ పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా.. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. " ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. రూ.43 వేల కోట్లకు గతంలో మేము టెండర్లు పిలిచాం. అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి. కానీ గత ప్రభుత్వం ఇదేమి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90 శాతం పనుల టెండర్లు కంప్లీట్ అయ్యాయి" "ఇవాళ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ భవనాలను పరిశీలించాం. 186 భవనాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440, ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయి. హైకోర్టు 16.85 లక్షల చదరపు అడుగుల్లో వస్తోంది. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం రానుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అవు తీర్చుతాం" అని నారాయణ వెల్లడించారు.

మరో ప్రాంతానికి తిహాడ్ జైలు తరలింపు

దిల్లీ: ఆసియాలోనే అతిపెద్దదైన తిహాడ్ జైలును మరో చోటుకు మార్చేందుకు దిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్య మంత్రి రేఖా గుప్తా ఓ ప్రకటన చేశారు. దిల్లీ సరిహద్దుల్లో దీనిని ఏర్పాటు చేసేలా ఓ సర్వే, కన్సల్టెన్సీ సర్వీసుల ఏర్పాటుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జైలు విస్తీర్ణం, అందులో ఉంచే ఖైదీల కారణంగా దాని చుట్టుపక్కల నివసించేవారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు దిల్లీ సీఎం చెప్పారు. ఈ కారాగారాన్ని 1958లో నిర్మించారు. మొత్తం 9 జైళ్లతో 400 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. 1966లో దీని నిర్వహణను పంజాబ్ ప్రభుత్వం నుంచి దిల్లీకి ఐదిలీ చేశారు. దేశ రాజధానిలో ప్రధాన జైలుగా ఇది ఉంది. దిల్లీలో ప్రస్తుతం 19వేల మంది ఖైదీలు ఉండగా.. తిహాడ్, ... (మిగతా 2లో)

'పీఎం-కిసాన్' అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ

దిల్లీ: పీఎం కిసాన్ పథకంలో అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్ సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖల వద్ద ... (మిగతా 2లో)

నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీలో రాయితీ

అమరావతి, (విశాఖ సమాచారమ్): ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంఓయు
- 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీలో శిక్షణ

అమరావతి, (విశాఖ సమాచారమ్) : రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్న విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ నమక్షాన మంగళవారం ఉండవల్లి నివాసంలో ఇరు పక్షాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించ దానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ సుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి ... (మిగతా 2లో)

మెగా డీఎస్సీ ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలకపాత్ర అని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. ప్రజల సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు కావాలంటే ఆదాయం కావాలన్నారు. అప్పులు తెచ్చి ప్రభుత్వాన్ని, పరిపాలన ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. 4000 పింఛన్ ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదన్నారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పేదలకు సక్రమంగా అందజేయాల్సిన బాధ్యత కలెక్టర్లదే అన్నారు.

బడులు తెరవగానే వారికి రూ.15 వేలు

పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం నగదును అందజేస్తామని సీఎం చెప్పారు. మే నెలలో ఈ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని సీఎం తెలిపారు. అధికారులు దర్జాన్ని ప్రదర్శించడం కాదు.. ప్రజలకు ఆమోదయోగ్యంగా పనిచేయాలని సూచించారు. ఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది, కొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీఇచ్చామని గుర్తు చేశారు. గత వైసీపీ పాలనతో ప్రజలు విసిగి తమకు సంపూర్ణ మద్దతు ఇచ్చారని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజనంతానికి పది సూత్రాలను అమలు చేస్తున్నామన్నారు. జిల్లాకు ఏడుగురు ఉత్తమ అధికారులను ఎంపిక చేసి స్పెషల్ ఆఫీసర్గా ఉంచుతామన్నారు. విజన్ డాక్యుమెంట్ ను అమలు చేయడానికి సచివాలయాన్ని ఒక యూనిట్గా తీసుకుంటామని తెలిపారు. అమరావతిని 2027లోగా పూర్తి చేస్తామన్నారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నామని, ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామన్నారు. వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశనం చేస్తామని తెలిపారు. వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సీఎస్ సూచ్చం చేశారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చేనేతలకు 365 రోజులూ పని

విజయవాడ, (విశాఖ సమాచార మ్): నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. విజయవాడలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం (25-3-25) ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అబద్రయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు?

ఢాకా: బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చెలరేగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా అనంతరం బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చెలరేగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అక్కడి ఆర్మీ వర్గాలు అత్యవసర సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి.

బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వకార్- ఉజ్-జమాన్ నేతృత్వంలో ఈ అత్యవసర సమావేశం జరిగింది. ఇందులో ఐదుగురు లెఫ్టినెంట్ జనరల్స్, ఎనిమిది మంది మేజర్ జనరల్స్‌తో సహా ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. యూనస్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి బంగ్లా ప్రజల్లో అశాంతి, అసహనముకం పెరిగిందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. దీంతో దేశంలో రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని వెల్లడించాయి. ఈక్రమంలో దేశంలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడంలో ఆర్మీ పాత్ర ఎక్కువగా ఉంటుందనే దానిపై అధికారులు చర్చించారు. ఈసమావేశంలో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించాలని యూనస్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఆర్మీ అధికారులు నిర్ణయించారు. అంతేకాక.. సైన్యం పర్యవేక్షణలోనే జాతీయ ఐక్యత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని యోచిస్తుంది. ఇటీవల బంగ్లాలో సైన్యానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, విద్యార్థి నాయకులు స్వరం వినిపించారు. ఈక్రమంలోనే యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరగనున్నట్లు సమాచారం అందింది. దీంతో దేశంలోని సైన్యం అలెర్ట్ అయ్యింది. ఢాకా అంతటా కట్టుదిట్టమైన గస్తీని ఏర్పాటుచేయడంతో పాటు పలు ప్రాంతాల్లో చెకింగ్‌పోస్టులు పెట్టింది. ఇక, హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ తిరిగి పుంజుకునేలా చేసేందుకు సైన్యం ఒక ప్రణాళికను రూపొందిస్తుందని విద్యార్థి పార్టీలు ఆరోపించాయి. అయితే, వీటిని సైన్యం ఖండించింది.

యూనస్ చైనా పర్యటన..

ఈ రాజకీయ గందరగోళం నేపథ్యంలో యూనస్ త్వరలోనే చైనాలో పర్యటించనున్నారు. చైనా- బంగ్లాల మధ్య సంబంధాల్లో మార్పునకు ఈ పర్యటన దోహదపడుతుందని ఢాకా అధికారులు భావిస్తున్నారు. రిజర్వేషన్ వ్యతిరేక నిరసనల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన నేపథ్యంలో గతేడాది ఆగస్టులో హసీనా దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసినదే. అప్పటినుంచి భారత్‌లో ఆమె తలదాచుకుంటున్నారు. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తున్నారు.

జగన్ వచ్చేది రాజమండ్రి జైలుకే

- బుచ్చయ్య చౌదరి ఎద్దేవా

రాజమహేంద్రవరం: నిరాశజక వర్గాల పునర్విభజనపై టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో సీఎం, డిప్యూటీ సీఎం అంతర్గతంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉన్నందున బహిరంగంగా మాట్లాడకూడదని చెప్పారు. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా క్రమశిక్షణ పాటించాయని చెప్పారు. ఇప్పుడు జనాభా పేరుతో సీట్లు తగ్గించడం సరికాదన్నారు. " మాజీ సీఎం జగన్ అవర గోబెల్స్‌లా మాట్లాడారు. మరో మాజీమ్ కర్యాత అధికారంలోకి వస్తానని ఆయన అంటున్నారు. ఆయన వచ్చేది రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకే. వైసీపీ హయాంలో లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. జగన్ హయాంలో పంటలకు బీమా కూడా చెల్లించకపోవడంతో రైతులు రూపీల కోట్లు నష్టపోయారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఒక రోడ్డు కూడా వేయలేదు. జగన్ మళ్లీ జైలు ఊచలు లెక్కిస్తారిల్చిందే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సహాయ నిధి ఇచ్చి ప్రజలను ఆదుకుంటున్నాం. మేలో తల్లికి వందనం, జూన్‌లో అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నాం. రాసున్న పుష్కరాలకు రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నాం. రాజమహేంద్రవరంలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగబోతుంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో ఇప్పటికే మాట్లాడాను. గతంలో వైకాప కార్యాలయానికి రాజమహేంద్రవరంలో అధికారులు తక్షణమే స్థలం ఇచ్చేశారు. టిడిపి కార్యాలయం కోసం స్థలం అడుగుకుంటే మాత్రం ఇవ్వడం లేదు" అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

ఇమ్రాన్‌ను విడుదల చేయాలి

- **పాక్ ఆర్మీచీఫ్ వీసా బ్యాన్... అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు**

వాషింగ్టన్: పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని అమెరికా చట్టసభలో బిల్లు ప్రవేశపెట్టారు. అదే సమయంలో పాక్ ఆర్మీ చీఫ్‌పై ఆంక్షలు విధించాలని కోరారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలంటూ అమెరికా కాంగ్రెస్‌లో బిల్లును ప్రవేశపెట్టారు. దీనిలో ఇమ్రాన్‌ను ఓ రాజకీయ ఖైదీగా పేర్కొన్నారు. అంతేకాదు.. రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్నందుకు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై ఆంక్షలు విధించాలని కోరారు. ప్రతినిధుల సభకు చెందిన జో విల్సన్, జిమ్మీ పనెట్టా 'పాక్ డెమొక్రసీ యాక్ట్' పేరిట దీనిని తీసుకొచ్చారు. గ్లోబల్ మ్యాగ్నిట్స్కీ హ్యూమన్ రైట్స్ అకౌంటబులిటీ యాక్ట్ కింద ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా విల్సన్ మాట్లాడుతూ.. ఖాన్ రాజకీయ ఖైదీ అని స్పష్టంగా తెలుస్తోందన్నారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని.. పాక్ సైనిక నాయకత్వంపై ఒత్తిడి పెంచేలా వీసాపై బ్యాన్ విధించాలన్నారు. ఆ దేశంలో ప్రజాస్వామ్యం నెలకొల్పి ఇమ్రాన్‌ను విడుదల చేయించాలని కోరారు. ఈ బిల్లు ప్రకారం అమెరికా ప్రభుత్వం 180 రోజుల్లో పాక్‌లో రాజకీయ అణచివేతలకు పాల్పడుతున్నవారిని గుర్తించి జరిమానాలు, వీసా బ్యాన్లు విధించాల్సి ఉంటుంది. అమెరికాలోకి ప్రవేశించకుండా ఆంక్షలు అమలుచేయాలి. రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశపూర్వకంగానే అణచివేస్తున్నట్లు పాక్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్ గురించి పేర్కొంది. ఇస్లామాబాద్‌లో సైనిక పాలన అంతమైందని భావించినప్పుడు ఈ ఆంక్షలు తొలగించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్‌ను 2022లో అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి నుంచి తప్పించారు. 2023 ఆగస్టులో ఆయన్ను అవినీతి ఆరోపణలపై అరెస్టు చేశారు. దీనిని ఆయన మద్దతుదార్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ కేసులు మొత్తం సైన్యం ఒత్తిడితో రాజకీయ ప్రేరితమై మోపినవేనని ఆరోపించారు. ఒక దశలో టీటీఐ పార్టీ ప్రజలతో కలిసి సైన్యంపై తిరగబడినా.. దానిని అణచి వేశారు. ఇమ్రాన్ మద్దతు దారులను జైళ్లలో వేశారు. మరోవైపు అమెరికాలోని డెమొక్రట్లు, రిపబ్లికన్లు ఇమ్రాన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. తాజాగా ట్రంప్ కార్యవర్గం ఆయన విడుదలలో జోక్యం చేసుకొంటుందని పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ సభ్యులు భావిస్తున్నారు. ట్రంప్ స్పెషల్ మిషన్స్ దూత రిచర్డ్ గ్రెనల్ కూడా ఇమ్రాన్‌కు సోషల్ మీడియాలో మద్దతు ప్రకటించారు.

ట్రంప్ 'సోషల్' ప్రతిపాదన..

- **గ్రీన్‌కార్డుదారుల్లో గుబులు!**

వాషింగ్టన్: అమెరికాలో అక్రమ వలసదారులు ఏరివేత లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా సోషల్ మీడియా ఖాతాలపై దృష్టిపెట్టిన ట్రంప్ ప్రభుత్వం.. ఆ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదించింది. దానిబేధ అమెరికాలో నివసిస్తోన్న గ్రీన్‌కార్డ్‌దారులంతా తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఇప్పటికే వీసా దరఖాస్తుదారులు యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ కు తమ ఖాతాల వివరాలను వెల్లడించాల్సి ఉంది. కొత్త ప్రతిపాదన అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తోన్న, శాశ్వత నివాసం, ఆశ్రయం కోరుతున్న వారికీ వర్తిస్తుంది. ఈ ప్రక్రియ మెరుగైన గుర్తింపు ధ్రువీకరణను సాధ్యం చేస్తుందని, దేశ భద్రతకు సంబంధించిన ముప్పును నివారించేందుకు దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వం గత నోటీసులో పేర్కొంది. గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు అంటూ అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు లక్షల మంది వలసదారుల్లో, ముఖ్యంగా భారత సంతతి వారిలో గుబులు రేపుతోంది. దీనికి అనుగుణంగానే గత కొన్ని వారాలుగా అమెరికా తమ వలస చట్టాలను కఠినతరం చేయడం వలసదారుల్లో ఆందోళనను పెంచుతోంది. ఇక తాజా ప్రతిపాదన కింద.. అమెరికా విధానాలు వివరిస్తూ వారు ఆ దేశాన్ని తమ నివాసంగా మార్చుకోకుండా నిరోధించే వీలు కలుగుతుంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ, యూఎస్-భారత్ సంబంధాల్లో చురుకైన పాత్ర పోషిస్తోన్న పలువురు భారత సంతతి వ్యక్తులపై ఈ ప్రతిపాదనలు ప్రభావం చూపేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే పరిస్థితి లేకుండా పోతుందనే విమర్శలూ వినిపిస్తున్నాయి. ఇటీవల యూఎస్ ఇమిగ్రేషన్ అటార్నీ అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. హెచ్-1బీ, ఎఫ్-1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. వీరు అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాలకు చెందిన పౌరులు అమెరికాలోకి రాకుండా నిషేధం విధించాలని ట్రంప్ సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసినదే. భారత్ ఈ ఆంక్షల జాబితాలో లేనప్పటికీ.. అమెరికా వెలువల ప్రయాణాలు చేయాలనుకునే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. "గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇష్టవచ్చిన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం" అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌పై సుప్రీం కోర్టులో కేఏ పాల్ పిటిషన్

దిల్లీ : గేమింగ్, బెట్టింగ్ యాప్స్‌పై ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కేఏ పాల్ మంగళవారం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. గత కొద్ది రోజులుగా తెలుగు రాష్ట్రాలను పట్టి పీడిస్తున్న గేమింగ్, బెట్టింగ్ యాప్‌లు వాటిని ప్రమోట్ చేస్తున్న సినీ హీరోలపై కఠిన చర్యలు తీసుకోవాలని రెండు రోజుల క్రితం పాల్ డిమాండ్ చేశారు. లేదంటే తానే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానని అన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ కంటే ఈ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ ప్రమాదకరమైనవి.. నేటి సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ లో ఈ యాప్స్ ఉంటాయని అన్నారు. దేశంలోని ప్రముఖ క్రీడాకారులు, నటులు, సెలబ్రిటీలను యువత, విద్యార్థులు రోల్ మోడల్‌గా తీసుకుంటారని, కానీ వారంతా ప్రస్తుతం సైతాన్లుగా మారారని, ఈ క్రమంలో బెట్టింగ్, గేమింగ్ యాప్ లకు ప్రమోషన్స్ చేస్తున్నారని కేఏ పాల్ మండిపడ్డారు. యువతను చెడు మార్గంలో నడిపే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలు, నటులు.. తమ తప్పును ఒప్పుకొని 72 గంటల్లోగా క్షమాపణలు చెప్పాలని, వారి వల్ల నష్టపోయిన వారికి వారి కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలను తాను వదిలిపెట్టే ప్రసక్తే లేదని..ఇది బెదిరింపు కాదని.. వారందరినీ ఉద్యమకాలాన్నని పాల్ వార్నింగ్ ఇచ్చారు.

డెలివరీ బాయ్ పై దాడి.. నిందితుడి అరెస్ట్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్) : విశాఖపట్నంలో ఓ డెలివరీ బాయ్ పై సోమవారం రాత్రి దాడి జరిగింది. ఈ ఘటనలో నిందితుడు ప్రసాద్‌ను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సీతమ్మ ధారాలోని జక్రిజన్ టవర్స్ లో స్విగ్గీ డెలివరీ గబాయ్ అనిల్ ఆర్డర్ డెలివరీ కోసం ప్రసాద్ ఇంటికి వెళ్లాడు. అతన్ని డెలివరీ బాయ్ 'బ్రో' అని పిలవడంతో ప్రసాద్ కోపోద్రిక్తుడై.. 'నన్ను సార్ అని పిలవాలి, బ్రో అని కాదు' అంటూ అనిల్‌పై దాడి చేశాడు. అంతేకాకుండా సెక్యూరిటీ సిబ్బంది సహాయంతో అనిల్‌ను కొట్టి, అతని బట్టలు చించి, గేటు వద్ద నిలబెట్టి క్షమాపణ లేఖ రాయమని బలవంతం చేశాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ దాడిపై డెలివరీ బాయ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీసీటీవీ ఫుటేజ్, ప్రత్యక్ష సాక్షుల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రసాద్‌ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచారు. ఈ ఘటనపై విశాఖలో డెలివరీ వర్కర్లు నిరసనలు చేపట్టారు. డెలివరీ సిబ్బంది భద్రతపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

స్నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్ ఆకార్డ్ పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ-అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేవ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సిల్క్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

ఎంవీపీకాలని, (విశాఖ సమాచారమ్) : విశాఖ ఎంవీపీకాలని సెక్టార్-6లో ఓ నివాసం నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. పెద్ద ఎత్తున పరిసరాల్లో పొగ వ్యాపించింది. సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలను అదుపులోకి తెచ్చారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు హోటుచేసుకున్న పలు ఎన్‌కౌంటర్లలో 90 మంది వరకు నక్సల్స్ మృతి చెందినట్లు అంచనా.

మరో ప్రాంతానికి తిహాడ్ జైలు తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

మండోలీ, రోహిణి.. ఈ మూడు జైళ్లు 10వేల మంది ఖైదీల సామర్థ్యంతో ఉన్నాయి. ఇటీవలే ఖైదీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖైదీల జైలు లోపల ఫోన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ఆరు వోల్ట్ల 15 జామర్లను పెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

'పీఎం-కిసాన్' అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఇదిలాఉంటే, ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది, పీఎం-కిసాన్ అన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చౌహాన్ వెల్లడించారు.

కేజీహెచ్‌లో చలివేంద్రం ఏర్పాటు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రస్తుతము పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని కే జి హెచ్ కు వస్తున్న రోగుల సహాయకుల దాహాన్ని తీర్చుట కొరకు కే జి హెచ్ ఆవరణలో ఎక్కువ రద్దీగా ఉండే చోట్ల త్రాగే నీరు, మజ్జిగ ఇచ్చే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ డా.పి.శివానంద గారు నిర్ణయించారు. దీనిలో భాగముగా మొదటిగా ఈరోజు కే జి హెచ్ జైల్ సెక్షన్ ఆవరణలో సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యం లో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.

సూపరింటెండెంట్ డా.పి.శివానంద ఈ చలి వేంద్రం ను ప్రారంభించి రోగుల సహాయకులకు అందరికి మజ్జిగ ను గ్లాసులలో వేసి ఇవ్వడము జరిగింది. మిగతా బోట్లు మరిన్ని చలివేంద్రాలు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభిస్తామని తెలియజేయడము అయినది.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.జి. వాసవి లత, డిప్యూటీ సి. యస్. ఆర్. యం ఓ. డా.జి.మోహన్ కుమార్, ఆర్ఎంఓ డా.ఏ. రాజేష్, సర్కిల్ సూపరింటెండెంట్ సి. హెచ్. పద్మావతి, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నం. eT-SrDME-WAT-303-2025

పని పేరు:	02 పంపుల్యూలు

కాలానికి బాగోగు డివిజన్ యొక్క సరుకు టిపోలలో రియల్ టైమ్ ప్రాతిపదిక FMM (యూనిట్ మానిటరింగ్), FMM (సిక్లైన్ మానిటరింగ్), FMM (ROH మానిటరింగ్), FMM (HR & లీడ్ మానిటరింగ్), FOIS ఇంటర్‌ఫేస్ మరియు కీలక ఫీచర్ పంపర్ IT టోస్ సిస్టమ్‌ను ఇన్‌స్టలేషన్ అనేదేదే చేయుట.

సుమారు పని వ్యయం (రూ):	2,70,12,881/-
బయానా (రూ):	2,85,100/-,
టెండర్ డాక్యుమెంట్ ధర: (రూ):	11,800/-,
పూర్తి చేయకాలం:	02 (రెండు) సంవత్సరాలు.

టెండరు సమర్పించు తేదీ మరియు సమయం: 31.03.2025వ 1500 గం.కు

సరళ ఇ-టెండర్లకు ఎటువంటి మార్పులేదో ఇతర టెండర్ పత్రాలు / టెండర్ డాక్యుమెంట్ వివరాలు ఇంకా సమాచారం వెబ్‌సైట్: https://www.ireps.gov.in లో లభ్యమవుతుంది.

గమనిక: జనరేట్ చేయబడిన టెండర్ నంబర్ మరియు పాస్‌వర్డ్ తో ఎవరైనా టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు సమాచారం మరియు 15 (పదహారు) రోజుల వరకు వెబ్‌సైట్ మరియు రైల్వేలు ప్రకటించబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వాణిజ్య) ఇంజినీర్ (ట్రాఫిక్), వాల్తేరు

PR-1126/P24-25

యూకే వీసా ఛార్జీలు మరింత ప్రియం

లండన్: పర్యటకులతోపాటు ఉన్నత చదువుల కోసం బ్రిటన్‌కు వెళ్లే విద్యార్థులపై మరింత ఆర్థిక భారం పడనుంది. స్టూడెంట్, విజిటర్ సహా అన్ని కేటగిరీల వీసా ఫీజులను పెంచుతున్నట్లు యూకే ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త ఛార్జీలు 2025 ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది.

విద్యార్థి వీసాలపై భారం..

భారతీయులు బ్రిటన్‌లో అడుగుపెట్టాలంటే వీసా తప్పనిసరి. ప్రస్తుతం ఈ వీసా (ఆరు నెలల గడువు) ఫీజు 115 పౌండ్లు ఉండగా పది శాతం పెరిగి 127 పౌండ్లకు చేరుకుంది. అదే రెండేళ్ల కాలపరిమితి వీసా రుసుము కూడా పెరిగింది.

విద్యార్థి వీసాలపైనా ఈ పెరుగుదల ప్రభావం కనిపించనుంది. ప్రధాన దరఖాస్తుదారు సహా వారి డిపెండెంట్లు ప్రస్తుతం 490 పౌండ్లు చెల్లించాల్సి ఉండగా.. త్వరలో అది 524 పౌండ్లకు చేరనుంది. వైల్డ్ స్టూడెంట్‌లకూ ఇదే పెంపు వర్తిస్తుంది. ఆరు నెలల నుంచి 11 నెలల స్వల్ప కాలపరిమితి ఇంగ్లిష్ కోర్సు చదివే విద్యార్థుల ఫీజు కూడా 14 పౌండ్లు పెరగనుంది.

శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా జరుపుకుందాం

ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖలోని 9వార్డు హనుమంతువాక సంజయ్ గాంధీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి పంచరాత్రి జాతర మహోత్సవాలు ఘనంగా జరుపుకుందామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు, ఎస్-ఎస్ఎల్ఎస్ క్రీయేషన్స్ అధినేత, ప్రముఖ సంఘ సేవకులు డా.కంచర్ల అచ్యుతరావు భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఉషాదుల జంక్షన్ లోని కెడబ్ల్యూడబ్ల్యూ కార్యాలయంలో ఆలయ నిర్వాహకులు, జాతర కమిటీ ప్రతినిధులు ఆహ్వాన, ప్రచార పత్రికతో వచ్చి డా. కంచర్లకు అందజేసి ఆహ్వానించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ఆయన జాతర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. కంచర్ల మాట్లాడుతూ, శ్రీ పోలమాంబ అమ్మవారి పంచరాత్రి మహోత్సవాలకు ఎప్పటి మాదిరిగానే తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అమ్మవారి జాతర ఘనంగా జరపాలని..ఎక్కడా రాజీలేకుండా పండుగను నిర్వహించాలన్నారు. అమ్మవారి దయ, కరుణ ఈ ప్రాంత వాసులపై పుష్కలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆ తల్లి దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని, అమ్మవారే తన జాతరను ఈ ప్రాంతీయులతో చక్కగా జరిపించుకుంటారని అన్నారు. తాను ఉత్సవాలకు హాజరవుతానని ఆయన చెప్పారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తామని చెప్పారు. అనంతరం ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు, కెర్రు తాతారావు మాట్లాడుతూ, ఏప్రిల్ 11 నుంచి 15 వరకూ అమ్మవారి పంచరాత్రి ఉత్సవాలు జరుగుతాయన్నారు. 4వ పందిరి రాట మహోత్సవం, 6వ పందుగ చాలింపు, 12వ త్రీలతో కుంకామర్చనలు, అదే రోజు భారీ అన్నసమారాధన, 15వ పందుగ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జాతర కమిటీ నిర్వాహకులు దా.కంచర్లను ఘనంగా సత్కరించి, సన్నానించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ మేనేజర్ సుధీర్ కుమార్,నాగు, అరుణ, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎంగారి తపన
22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్
జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు
భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక దృఢసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి సమ్మట కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన టీకటి చట్టం లాండ్ టైట్లింగ్ యాక్షన్‌ను రద్దు చేయడంతో పాటు, లాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు.

కన్నుల పండువగా శ్రీ నూకాంబిక అమ్మవారి ఊరేగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం సహకారంతో శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారణ భక్తుల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం కొత్త అమావాస్య, జాతర సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన5000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామ్మి ప్రారంభించారు .మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ 12 అడుగుల శ్రీ నూకంబిక అమ్మవారి నూతన ఉత్సవ విగ్రహాన్ని ఆవిష్కరించి ఊరేగింపు ప్రారంభించారు. మాల ధరించిన భక్తులు అమ్మవారి, శూలాలు వేసుకున్నారు అమ్మవారి ఘటాలను తలపై పట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపులో అమ్మవారి దాస్సులు, పులి వేషాలు, రాందియా డాన్స్, తంబోలా డ్రమ్స్, పోట్టి పోతురాజుల వర్నాలు, కేరళ డబ్బులు, కాంతారావు నేలవేషాలు అమ్మవారు అలంకరణలతో నృత్యాలు భక్తులను ఎంతగానో అకట్టుకున్నాయి. అమ్మవారి నామస్మరణతో ఊరేగింపు అత్యంత ఘనంగా జరిగింది. దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను,ఆలయ సహాయ కమిషనర్, పంచగ ప్రత్యేక అధికారి కె శోభారాణి,ఆలయ ఈవో వెంపల రాంబాబు, ఆలయ మాజీ చైర్మన్ బివిస్ ఎం.కె జోగి నాయుడు,ఆలయ ధర్మకర్తలు,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకరావు, కాంట్రగేరుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు కొదుకుల (శ్రీకాంత్,వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రపరవు లక్ష్మి ,కూటమి పార్టీ నాయకులు, మాలధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించిన స్టీకర్ అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను మంగళవారం నర్సీపట్నం స్టీకర్ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్టీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టీకర్ మాట్లాడుతు ఈ నెల 26న నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళా లో 18 బహుళ జాతీయ కంపెనీ లు పాల్గొంటున్నాయని కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్. గోవిందా రావు, నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రైలు.. ఆగుతూ.. సాగుతూ..

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- పర్యాటక మణిహారమైన కైలాసగిరిపై సర్క్యులర్ రైలు (విశాఖ దర్శన్ ట్రాయ్ ట్రయిన్) మూలకు చేరింది. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ రైలు నిర్వహణ ఇబ్బందుల గాడి తప్పిందనే విమర్శలొస్తున్నాయి. ఇంజిన్, బోగీలు, జనరేటర్, ట్రాక్ నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ సమస్యలు తలెత్తి మధ్యలోనే రైలు నిలిచిపోతోంది. ఇలా ఏడాదిలో నాలుగైదు సార్లు జరుగుతుండడం గమనార్హం.

2007 నుంచి అందుబాటులోకి..

కైలాసగిరికి వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు 2007లో ప్రైవేటు సంస్థలతో కలిసి అప్పటి పుడా సర్క్యులర్ రైలును ప్రవేశపెట్టింది. కొండ చుట్టూ సుమారు 2 కి.మీ. మేర ట్రాక్, రైలును నిలిపేందుకు నాలుగు స్టేషన్లను నిర్మించింది. మొత్తం మూడు బోగీలు ఉండగా, వాటిలో ఒకటి ఏసీ బోగీ కావడం విశేషం.

ఈ రైలు పర్యాటకుల విశేష ఆదరణ పొందింది. నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థ చూసేది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్థిక పరమైన వివాదాలతో రైలును నిలిపివేశారు. దీనిపై ప్రైవేటు సంస్థ, వీఎంఆర్‌డీఏ అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇంకా కోర్టులో ఈ వివాదం నడుస్తోంది.

2023లో అప్పటి కలెక్టర్ మల్లికార్జునరావు నేతృత్వంలో వీఎంఆర్‌డీఏ అధికారులు సర్క్యులర్ రైలుకు విశాఖ దర్శన్ ట్రాయ్ ట్రయిన్‌గా పేరు మార్చి వీఎంఆర్‌డీఏ అధికారుల నేతృత్వంలో నడిపారు. కొత్తలో నిష్ణుణులతో చర్చించి ట్రాక్, ఇంజిన్, బోగీలు, చక్రాల నిర్వహణపై ప్రువపత్రం తీసుకున్నారు. తర్వాత రాగ్రాను నిర్వహణను గాలికి వదిలేశారు.

నిర్వహణ లేని ట్రాక్ - ఉసూరుమంటున్న సందర్శకులు

కోర్టులో ప్రైవేటు సంస్థకు అనుకూలంగా తీర్పు వస్తే అన్న ఆలోచనతో వీఎంఆర్‌డీఏ అధికారులు ఇబీవల నిర్వహణపై దృష్టి సారించడం లేదు. దీంతో ఐదారు నెలలుగా ఇంజిన్‌తో పాటు ట్రాక్ అధ్వానంగా మారాయి. గతంలో రెండు సార్లు రైలు మరమ్మతులకు గురికాగా, ఇబీవల ఏకంగా పట్టాలు తప్పింది. రైలు తీరును చూసిన సందర్శకులు ఉసూరుమంటున్నారు.

సాధారణ బోగీల్లో ఒకరికి రూ.120, ఏసీ బోగీల్లో రూ.170 చొప్పున టికెట్ ధర వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ఆదాయం వస్తోంది. సీజన్‌లో రోజుకు రూ.80వేల నుంచి రూ.90వేల వరకు సమకూరుతోంది. నెలకు సుమారు రూ.15లక్షల వరకు ఆదాయం వచ్చేది. వీఎంఆర్‌డీఏ నిర్లక్ష్యం కారణంగా అందులో 20శాతం వరకు కోల్పోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి సర్క్యులర్ రైలు నిర్వహణపై దృష్టి సారించడం లేదా ప్రైవేటు సంస్థకు లీజుకు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

కేసులు లేవు.. పంచాయతీలే

భీమవరం, (విశాఖ సమాచారమ్):- జిల్లాలో విచ్చలవిడిగా దొంగతనాలు జరుగుతున్నా.. కేసులు నమోదు చేయడానికి కొంతమంది పోలీసులకు చేతులు రావడం లేదు. సామాన్యులు న్యాయం కోసం వెళ్తే ఎఫ్ఐఆర్ నమోదు మాని స్టేషన్‌లోనే పంచాయతీలు చేస్తున్నారు.

'పొలంలో మోటారు అపహరించారని తణుకు గ్రామీణ పోలీసుస్టేషన్‌కు వెళ్లగా వివరాలు తెలుసుకున్నారు. కానిస్టేబుల్ వచ్చి దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేయాలని నాలుగైదు సార్లు స్టేషన్ చుట్టూ తిరిగినా ఫలితం లేదు. రూ.10 వేలు ఇస్తే వేరే మోటారు ఇస్తారని సలహాలిచ్చారు' అని మండపాక గ్రామానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ఓ దుకాణంలో పనిచేస్తున్న మహిళ తన యజమానికి సాయం చేసేందుకు నగలిచ్చానని, అవి తిరిగివ్వడం లేదంటూ ఆరోపణలు చేస్తూ ఇబీవల మొగల్తూరు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేయకపోయినా యజమానితో పాటు అతని భార్య, పిల్లలను మూడు నెలలుగా స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు.

ఎన్ఆర్‌సీ అగ్రహారానికి చెందిన ఇద్దరు యువకులు లైంగిక వేధింపులు, అత్యాచారానికి పాల్పడి వీడియోలు తీసి బెదిరిస్తున్నారని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఓ వివాహిత, కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేయకపోగా రాజీ చేసుకోవాలంటూ బెదిరించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎలూరు రేంజ్ ఐజీ అశోకేకుమార్‌ను ఆశ్రయించి తమ మొర వినిపించుకున్నారు. తర్వాత ఈ ఘటనపై ఎస్పీని విచారణాధికారిగా నియమించారు.

ఇదీ పరిస్థితి..

పోలీసు స్టేషన్లకు వస్తున్న ఫిర్యాదుల్లో పది శాతం కూడా కేసులు నమోదు చేయడం లేదని కొంతమంది పోలీసులే బహిరంగంగా చెబుతున్నారు. రహదారి ప్రమాదాలు, ఘర్షణల్లో గాయపడిన క్షతగాత్రులు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరతారు. అక్కడ వివరాలు నమోదు చేసి ఆయా స్టేషన్లకు పంపిస్తారు. వీటన్నింటిపైనా పోలీసులు కేసులు నమోదు చేయకుండా పంచాయితీలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

స్టేషన్‌కు వెళ్లాలంటే..

నిబంధనల ప్రకారం పోలీసులు ఫిర్యాదు తీసుకున్న తర్వాత దానిపై విచారణ చేపట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. క్షేత్రస్థాయిలో అలా జరగడం లేదు. కొన్నిచోట్ల తమకు అన్యాయం జరిగిందని పోలీసులను ఆశ్రయించాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. ఫిర్యాదు చేసిన వెంటనే కొందరు ప్రైవేటు వ్యక్తులు రంగంలోకి దిగి, అంతా సర్దుబాటు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తణుకు మండలం తేతలి, పైడిపర్రు గ్రామాల్లో ఇబీవల ద్విచక్ర వాహనాలు దోరీకి గురయ్యాయి. వాటిపై కేసు నమోదు చేసేందుకు తాత్సారం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

'ఫిర్యాదులు తీసుకోవడం, ఎఫ్ఐఆర్ నమోదులో అలసత్వం వహించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ తరహా సంఘటనల్లో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తున్నాం. ప్రాంతంతో ప్రమేయం లేకుండా బాధితులు ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చు.' అని ఎస్పీ సుమాం అస్మి వెల్లడించారు.

విశాఖ సమాచారమ్
బుధవారం 26-3-2025

'మత్తు ' వదిలించాలి

గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల వినియోగం మన దేశంలో ఎప్పటి నుంచో ఉన్నదే. ప్రభుత్వాలు వీటిని నిషేధించినా అధికారుల కళ్లు గప్పి లేదా వారిని మచ్చిక చేసుకొని (డ్రగ్స్ మాఫియా తరలిస్తూనే ఉంది. అక్కడక్కడా తనిఖీల్లో పట్టుబడుతున్నా.. మార్కెట్‌లోకి వస్తున్నదే ఎక్కువ. వీటికి బానిసల్మైనవారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మంచి పేరున్న వృత్తుల్లో ఉన్న వారు నైతం (డ్రగ్స్‌కు అలవాటుపడి తమ కెరియర్‌ను పాడు చేసుకున్న వారిని ఎందరినో చూశాం.

చక్కగా చదువుకుని కుటుంబానికి, దేశానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన నవతరం మాదకద్రవ్యాల ఊబిలో కూరుకుపోతుండటం బాధాకరం. గతంలో పబ్‌లు, కొన్ని ప్రత్యేక ప్రాంతాలే పరిచితమైన గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల వినియోగం కళాశాలలు... ఆ తరువాత పాఠశాలలకూ పాకడం ఆందోళన కలిగించే అంశం. కేరళకు చెందిన ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్థానిక పునరావాస కేంద్రాన్నికి వచ్చిన 210 మంది చిన్నారుల గురించి ఆరాతీస్తే, వారిలో 70శాతం మంది రెండో తరగతిలోనే మత్తు పదార్థాలకు అలవాటుపడ్డారన్న తీవ్ర ఆందోళనకర వాస్తవం బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లోనూ బడి పిల్లలు (డ్రగ్స్) గుప్పిల్లో చిక్కుకున్న ఘటనలు అక్కడక్కడా వెలుగుచూశాయి. కిరాతకులు కొందరు చిన్నారులు, యువతను తొలుత మాదక వ్యసనానికి బానిసలుగా చేస్తున్నారు. ఆ తరువాత డబ్బు ఆశ చూపి వారిని (డ్రగ్స్ విక్రేతలుగా మారుస్తున్నారు. మత్తు పదార్థాల స్వైర విహారాన్ని అడ్డుకోకుంటే- ప్రజారోగ్యం పాడై, హేయనేరాలు అధికమై సామాజిక సంక్షోభం చెలరేగి దేశ భవితే ఛిన్నాభిన్నమవుతుందని మేధావులు అందోళన వ్యక్తంచేస్తున్నారు. పలు నగరాల్లో తరచూ పెద్దమొత్తంలో దొరుకుతున్న మత్తుపదార్థాలు దేశీయంగా మాదక రాకాసి విజృంభణకు అద్దంపడుతున్నాయి. నాలుగు నెలల క్రితం గుజరాత్ తీరంలో ఇరాన్ బోటులో రూ.3,500 కోట్ల విలువైన 700 కిలోల మెథ్‌ను అధికారులు గుర్తించారు. దిల్లీలోనూ రూ.900 కోట్ల విలువైన 80కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్, మిజోరం, మధ్యప్రదేశ్, తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర వంటి చోట్ల ఇటీవల భారీస్థాయిలో (డ్రగ్స్ పట్టుబడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ఎక్కడో ఒకచోట పోలీసులకు గంజాయి చిక్కుతూనే ఉంది. బయటపడుతున్న దాంతో పోలిస్తే- అంతకు మరెన్నో రెట్ల సరకు గమ్యస్థానాలకు నిక్షేపంగా చేరుతోంది. దేశ రాజధానిలో కొన్ని విదేశీ ముఠాలు గుట్టుగా మెథ్ ల్యాబులు నిర్వహిస్తున్నాయి. అక్కడి నుంచి రూ.75 కోట్ల విలువైన మత్తుమందును బెంగళూరుకు తెచ్చిన ఇద్దరు దక్షిణాఫ్రికా మహిళలను పోలీసులు వారం క్రితం అరెస్టు చేశారు. డార్క్‌వెబ్, ఆన్‌లైన్, పోస్టల్ పార్సిళ్ల ద్వారా ఇటీవల (డ్రగ్స్ దందా విపరీతమవుతోంది. సమర్థ చర్యలతో దానికి అడ్డుకట్ట వేయడం అధికార యంత్రాంగం ప్రాథమిక కర్తవం. గత మూడేళ్లలో గంజాయి, (డ్రగ్స్ అక్రమ రవాణా (ఎన్‌డీపీఎస్) కేసులు అత్యధికంగా నమోదైన 12 రాష్ట్రాల వివరాలను కేంద్ర హోం శాఖ పార్లమెంటుకు నివేదించింది. ఈ మూడేళ్లలో దేశంలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద మొత్తం 3,02,228 కేసులు నమోదైనట్లు వెల్లడిరచింది. ఎన్‌డీపీఎస్ కేసుల్లో.. కేరళ దేశంలోనే మొదటి స్థానంలో ఉండగా రెండో స్థానంలో పంజాబ్, మూడో స్థానంలో మహారాష్ట్ర ఉన్నట్లు తెలిపింది. అయితే ఈ12 రాష్ట్రాల్లో తెలుగురాష్ట్రాలు లేకపోవడం కాస్త ఊరటనిచ్చే అంశమే. నేరగాళ్ల వెన్నులో నిజంగా వణుకు పుట్టాలంటే- పెద్దస్థాయి పాటు (డ్రగ్స్ స్మగ్లింగ్‌లోని పెద్ద తలకాయలను గుర్తించి బోనెక్కించాలి. వారికి తుదిశిక్షగతిన శిక్షలు పడాలి. ఇప్పటికే న్యాయస్థానాల్లో కేసుల భారం ఎక్కువున్న దృష్ట్యా (డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను నెలకొల్పాలి. మత్తుపదార్థాల వల్ల తలెత్తే దుష్పరిణామాలపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలి. మాదకద్రవ్యాల నిర్మూలనలో మెరుగైన ఫలితాలు రావాలంటే అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పరిశ్రమించాలి. అధికారులు మాదా మామూళ్ల మత్తు వదిలితే ఏపీలోని ఏజెన్సీలో పండిస్తున్న గంజాయికి అడ్డుకట్టవేయడం కష్టమేమీ కాదు.

రెండువేల ఏళ్ల పూర్వమే శస్త్ర చికిత్స చేసిన సుశ్రుతుడు

క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దానికి చెందిన భారతీయ ఆయుర్వేద వైద్యులు సుశ్రుతుడు శస్త్ర చికిత్స నిపుణుడని చారిత్రిక ఆధారాలు ఉన్నాయి. ప్లాస్టిక్ సర్జరీ గా (శరీరంలోని చర్మాన్ని తీసి మరోదోట అతికించడం) పిల్చుకున్న శస్త్ర చికిత్స పుట్టి 2600 సంవత్సరాలు క్రితమే అంతటి నైపుణ్యం కలిగిన భారతీయ వైద్య నిపుణుడు ఉండడం మనకు నిజంగా గర్వకారణం. నైస్, హెన్నేస్ (గంజాయి ఇండికా) వంటి మత్తు పదార్థాలను ఉపయోగించి అనస్థీషియా ను సృష్టించారు.మత్తు ముందు ఇవ్వకుండా శస్త్ర చికిత్స చేయడం తప్పుగా సుశ్రుతుడు అభివర్ణించారు. అంతేకాక నాసా సంధాన్ (రైనోప్లాస్టీ), ఓష్ఠసంధాన్ (లోబులో ప్లాస్టీ),కర్ణ సంధాన్ (ఓటోప్లాస్టీ) వంటి ప్లాస్టిక్ సర్జరీ చికిత్స చేసిన ఘనత ఆయనకు ఉంది. అతి సున్నితమైన శరీరం భాగాల నుంచి చర్మాన్ని వేరు చేసి కొత్త చర్మంతో కప్పడం, కందరాలను తిప్పి దెబ్బతిన్న భాగాలపై మేకప్ చేయడం,పూర్తిగా కాలిన చర్మాన్ని తొలగించి కొత్త చర్మాన్ని ఆ స్థానంలో ఉంచడం వంటి ప్లాస్టిక్ సర్జరీ విధానాల ద్వారా ఆధునిక వైద్యులకు ఆయన అవగాహన కల్పించారు. అందుకే సుశ్రుతుడు ప్లాస్టిక్ సర్జరీకి మూలకర్తగా భావిస్తారు.ఫిస్టులా చికిత్సకు క్షార సూత్రం చికిత్స మేలన్నారు. మధు మేహరోగులకు, రక్తపోటు ఉన్నవారికి ఈ క్షార చికిత్స వల్ల ప్రయోజనాన్ని నేటి వైద్య శాస్త్ర వేత్త లు అంగీకరిస్తున్నారు. క్రిమికీటకాలు దాడి చేస్తే ఏవిధమైన మూలికా వైద్యం అవసరమో వివరించారు.మెదడులోని శల్యాన్ని రంధ్రం చేసి తీసే విధానం కూడా చేసి చూపారు. ఏవీ కాలాల్లో ఏ కూరగాయులు,పండ్లు తినాలో చెప్పారు. గాయాలు త్వరగా సయం కావడానికి అతి ఉష్ణం,అతి శీతల వాతావరణం, పూర్తిగా తడి లేక పూర్తి పొడిగా ఉన్నా ఒకే తరహా ఫలితాలను అందిస్తాయన్నారు. ఔషధాలకు ఉపయోగపడే మొక్కల గూర్చి వివరించారు. శరీరంలోని ఆరు రకాల గాయాలపై వివరణ సుశ్రుతుడు ఇచ్చాడు. అవి చిన్నా అవయవం లోని భాగాన్ని పూర్తిగా వేరు చేయడం).భిన్న (పోడవైన గుచ్చుకునే వస్తువువల్ల కొన్ని ప్రాంతాలకు లోతైన గాయం). విద్ధ ప్రాణం(బోలు లేకుండా నిర్మాణాన్ని పంక్చర్ చేయడం). క్షత(చిన్న,భిన్న గుర్తులతో అసహన గాయాలు).చిచ్ఛిత (గాయంతో పడిపోవడం). పుష్ట (చర్మం ఉపరితలం రాపిడి). సాధారణ గాయాలతో పాటు సుశ్రుతుడు 12 రకాల ఎముకలు విరుగుట,చిట్లుట వంటి ఆరు రకాల ఎముకల తొలగుటలపై ఆయన ఇచ్చిన వివరణ ఇప్పటికీ ఎముకల వైద్యులను ఆశ్చర్యపరుస్తుంది. అనేకరకాల శస్త్ర చికిత్సలపై వివరణ



ఇచ్చారు.ఆపరేషన్ అనంతరం ఫిజియోథెరపీ సూత్రాలను ప్రస్తావించారు. అవాంఛిత జుట్టు తొలగించే చర్యలను సూచించారు. సుఖప్రసవం కోసం కొన్ని శిక్షణ పరిస్తితుల్లో సిజేరియన్ ఆపరేషన్ నూ అవిష్కరించారు. సన్నని సూదులతో శస్త్ర చికిత్స అనంతరం కుట్లు వేసేవారు.కంటి శుక్లాలు రూపుమాపడంలో విశేషకృషి చేశారు.వరిబీజం శాస్త్ర చికిత్స కూడా చేసారు.ప్రోస్టేట్ గ్రంధి ఎలా తొలగించాలో చెప్పారు.తెగిన అవయవాలు శస్త్ర చికిత్స ద్వారా అతికించడం లో ఆయన అందెవేసిన చేయి. శస్త్ర చికిత్స కోసం ఆరోజుల్లోనే ఆయన 120 రకాల వైద్య పరికరాలను ఉపయోగించాడు. పూరాతన కాలంలోనే భారత్లో ప్లాస్టిక్ సర్జరీ, శస్త్రచికిత్స లు జరిగాయి. విద్యార్థులకు సమానాలు పై శిక్షణ ఇచ్చేవారు. శిక్షణ ఇచ్చేముందు కనీసం ఆరు సంవత్సరాల అధ్యయనం చేయాలని సూచించారు. శిక్షణ ముందు విద్యార్థులతో ప్రమాణం చేయించేవారు. కూరగాయులతో శస్త్ర చికిత్స నైపుణ్యాలను నేర్పేవారు.అలాగే మృతదేహాలతో (పోస్ట్ మార్టమ్) మానవ అవయవాల నిర్మాణం,అవయవాల గురించి తెలుసుకునేలాగా సూచనలు చేసారు. శస్త్రచికిత్స అనంతరం నొప్పిని తగ్గించేందుకు మధిర (ఆల్కహాల్) ఉపయోగపడుతుందని గుర్తించాడు. 700 ఔషధ మొక్కల లక్షణాలను,ఏ వ్యాధికి ఏ మొక్క ఉపయోగపడుతుందో తెలిపారు. ఖనిజాల నుంచి మందులు ఎలా తయారు చేసుకోవాలో ఆయన గ్రంథంలో వివరాలున్నాయి. జంతు సంబంధమైన అవయవాలు సుంచి 57 ఔషధాలు తయారు చేసే విజ్ఞాన సుశ్రుత సంహితలో పొందు పరచబడిరది. ఆయన సంస్కృతంలో రచించిన సుశ్రుతసంహిత గ్రంథంలో186 అధ్యాయాలు ఉన్నాయి.దాదాపు 8500 శ్లోకాలు ఉన్నాయి. సుశ్రుతుడి ప్రకారం శరీరంలో ఎముకలు 300పైగా ఉన్నాయి. ఆయన మరో గ్రంథం "శల్యతంత్ర"లో శస్త్రచికిత్స లోవాడే శలకాల గురించి ప్రస్తావించారు.అనేక శతాబ్దాలు ఈ సుశ్రుత సంహిత సంస్కృత భాషలో ఉండడంతో సామాన్యులకు కొరుకుడు పడలేదు. తొలిసారిగా 8శతాబ్దంలో అరబిక్ లో " కితాబ్ షాషుస్ ఆల్ హిందీ" ,"కితాబ్ ఐ సుశ్రుత" గ్రంథాలుగా అనువదించారు. లాటిన్లో హెన్రర్ , జర్మనీలో ముల్లర్ 19 శతాబ్దంలో అనువదించారు. కవిరాజ్ కుంజాలాల్ భిషగ్రత్న 1907లో కలకత్తాలో ప్రచురించారు. సుశ్రుతుడు టిబెటన్ సాహిత్యం లోనూ వైద్య నిపుణుడిగా ప్రసిద్ధి చెందారు. వైద్యశాస్త్రం లో శస్త్రచికిత్స సు ప్రధాన మైనదిగా గుర్తించి ఆచరణలోకి తెచ్చాడు. శస్త్ర చికిత్స పరికరాలు,ఉపకరణాల ద్వారా తక్షణ ప్రభావం కలుగుతుందని, ఇది వైద్యతంత్రాల కంటే అత్యున్నత విలువలను కలిగి ఉందని పేర్కొన్నారు. ఇది మానవుని జీవిత కాల వ్యవధిని పొడిగిస్తుందన్నారు. అలాగే శస్త్ర చికిత్స కోసం ఎముకలతో, రాతితో చేసిన పనిముట్లు సు నిషేధించారు. శస్త్రచికిత్స కు నియమ నిబంధనలు సూచించారు.

సుశ్రుత సంహిత లో సిజెరియన్,కంటి శుక్లం, కృత్రిమ అవయవం, పగుళ్లు, మూత్రంలో రాళ్లు, ఫ్లాస్టిక్ సర్జరీ వంటి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు ప్రస్తావించారు. అధర్వణ వేదంలో భాగంగా పరిగణించే ఆయుర్వేదం లో రచించిన సుశ్రత సంహితలో ప్రస్తావించిన అంశాలన్నీ నేటి కాలంలో ఆశ్చర్యంగా కనిపిస్తాయి.హిందూ సాంప్రదాయంలో సుశ్రుతుడు వైద్యశాస్త్ర దేవుడైన ధన్వంతరీ శిష్యుడిగా పరిగణిస్తారు.ఆయన ముత్తాత కుశనాభుడుగా భావిస్తారు. ఈయన 2600 సంవత్సరాలు క్రితం గంగ ఒడ్డున వారణాసి లో నివసించాడు. మరికొందరు విశ్వామిత్రుడి వారసుడిగా చెబుతారు.మరికొందరు ఆయన 5000 సంవత్సరాల పూర్వమే జన్మించారని చెబుతారు. భారతీయ ఆయుర్వేద పురాతన గ్రంథాల్లో ఒకటిగా, వైద్య శాస్త్ర ప్రాథమిక గ్రంథాలలో ప్రముఖమైనదిగా సుశ్రుత సంహిత ప్రధానమైనది. ఆయన ఆనాడే మానవుడు రోజువారీ కార్య క్రమాలు ఏలా ఉండాలో వివరించారు. ప్రాణ కాలమే లేవాలి. కాలకృత్యాలు తీర్చుకోవాలి. మల విసర్జనకు ఒక ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉదయం ఆహారం సులువుగా జీర్ణమయ్యేది తీసుకోవాలి. నోటిని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇన్న తరువాత శుభ్రం చేసుకోవాలని సూచించారు. నిలవ ఉంచిన ఆహారం తీసుకోరాదని, జీర్ణమయ్యే ఆహారాన్నే భుజించాలని తెలిపారు.ప్రతిరోజు ప్రాణాయామం చేయ్యాలి. అలాగేనూనెతో మర్దన చేసి వనమూలికలతో స్నానం చేయ్యాలన్నారు. వస్త్రాలు వదులుగా ధరించాలన్నారు.

ఆయన చికిత్స ఏవిధంగా చేస్తారనే విషయం ఈ సంఘటన ద్వారా తెలుస్తుంది."ఒక వ్యక్తి అడవిలో ప్రయాణిస్తుండగా ప్రమాదం జరిగి ముక్కు తెగి పడింది. రక్తం విపరీతంగా కారుతుండగా సుశ్రుతుడి ఆశ్రమానికి వచ్చాడు. అతనికి ముందు ధైర్యం చెప్పి లోపలికి తీసుకువెళ్లాడు. ఆ లోపల్లో మత్తు కలిగించే మందులు లేవు. గాయాన్ని కడిగారు. మూలికారసంతో అద్దాడు. ఆ తరువాత చిన్న నిన్నెదు నురా పానం తాగించాడు. అతడు స్పృహ కోల్పోగానే సూక్ష్మమైన కత్తులు,సూదులతో చికిత్స ప్రారంభించాడు.ఒక ఆకుతో ముక్కు కొలిచాడు. పదునైన కత్తిని వేడిచేసి దవడభాగం నుంచి కొంత కండ తీసుకున్నాడు.దానిని రెండు ముక్కలుగా చేసి జాగ్రత్తగా ముక్కుపుటాలలో అమర్చారు. ముక్కుఆకారాన్నిసరిచేసి,దీర్ఘయువు పిండిని అద్దారు. దాని మీద చందనపు పట్టు చేసారు. ఔషధ నూనె వేసి బూరుగు దూది పెట్టి చక్కగా కట్టుకట్టారు. పనమూలికలనుంచి సేకరించిన నూనె పనిచేసి రెండురోజుల్లో రోగి కోలుకున్నాడు". ఆ తరువాత ఆహార విహార విషయాల్లో ఏలా ఉండాలో వివరించారు.

సుశ్రుతుడి రచనలు కొన్ని టిబెట్ ప్రాంతానికి తరలి వెళ్లాయి.ఆయన వైద్య సాంప్రదాయానికి చెందిన శస్త్ర చికిత్సకులు ఉండేవారు. వారు ఉపయోగించిన శస్త్ర పరికరాలు చిత్రపటాలు కొన్ని పురాపస్తు పరిశోధకులకు లభించాయి. ఆయన గ్రంథం "అమృత అష్టాంగ హృదయ గుహ్యాపదేశ తంత్ర" ఈరోజు మనదేశంలో లభించదలేదు.ఈ గ్రంథం అనువాదం టిబెట్ లో లభిస్తున్నది. భారతీయ వైద్యులు సుశ్రుతుడు, చరకుడివైద్య విధానాలు క్రీస్తుపూర్వమే అగ్నేయ, ఉత్తర ఆసియా ప్రాంతంలో వాడుకలో ఉన్నాయి. ఏదవ శతాబ్ది లో సుశ్రుతుని గ్రంథాలు అరబ్బీ లో అనువాదం అయ్యాయి.ముస్లిం చరిత్రకారుడు ఫరిస్తా రచన ఆధారంగా 16 ఆయుర్వేద ప్రాచీన గ్రంథాలు 8 శతాబ్దానికి అరబ్బులకు పరిచయం అయ్యాయి. ఏదేవిమైనా శస్త్ర చికిత్స లో సుశ్రుతుడు,వైద్యులో చరకుడు వేసిన బాటలు నేటికీ ప్రపంచ వైద్యచరిత్రలో ఫైలురాళ్లుగా నిలిచి భారతీయ గౌరవాన్ని నిలుపుతున్నాయి.



యం.వి.రామారావు,
8074129668

30 లక్షల మంది ప్రాణ త్యాగం

9 నెలల విముక్తి యుద్ధం..

పాకిస్తాన్ ఆక్రమణ దళాలు 1971 మార్చి 25 అర్ధరాత్రి నిరాయుధులైన బెంగాలీలపై అరాచేవేత తర్వాత, జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ మార్చి 26న బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారు. తొమ్మిది నెలల పాటు సాగిన విముక్తి యుద్ధం తర్వాత, మూడు మిలియన్ల (30 లక్షల) మంది ప్రజల అత్యున్నత త్యాగాలతో, బంగ్లాదేశ్ డిసెంబర్ 16, 1971న తన ప్రతిష్టాత్మకమైన స్వాతంత్ర్యాన్ని సాధించింది. గతంలో తూర్పు పాకిస్తాన్ అని పిలువబడే దేశం బంగ్లాదేశ్ రిపబ్లిక్‌గా మారింది. ఆ దేశం ఆ తర్వాత ఆకుపచ్చ సేమర్యంలో ఉన్న ఎర్రటి డిస్కును జాతీయ జెండాగా స్వీకరించింది, ఇది దేశంలోని సమృద్ధిగా ఉన్న పృష్ఠజాలం, సహజ సౌందర్యం అంతటా ఉదయించే సూర్యుడిని సూచిస్తుంది.

1947లో పాకిస్తాన్ ఏర్పడినప్పుడు అది తూర్పు పాకిస్తాన్, నేటి బంగ్లాదేశ్, పశ్చిమ పాకిస్తాన్, నేటి పాకిస్తాన్‌లను కలిగి ఉంది. ఈ రెండు ప్రాంతాలు భౌగోళికంగా దూరంగా ఉండటమే కాకుండా, సంస్కృతి, భాష పరంగా కూడా చాలా భిన్నంగా ఉన్నాయి. దీని కారణంగా చాలా సంవత్సరాలుగా బెంగాలీ జాతీయవాద ఉద్యమాలు ఊపందుకున్నాయి. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం రావడానికి చాలా కాలం పట్టింది. 1970లో పాకిస్తాన్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ నేతృత్వంలోని తూర్పు పాకిస్తాన్ రాజకీయ పార్టీ అవామీ లీగ్ తూర్పు పాకిస్తాన్‌లో స్పష్టమైన మెజారిటీని సాధించింది. అయితే, పశ్చిమ పాకిస్తాన్ నాయకత్వం ఆయనను విశ్వసించలేదు, కాబట్టి జుల్ఫికర్ అలీ భుట్టో , ఆ సమయంలో అధ్యక్షుగా ఉన్న యాహ్యా ఖాన్ షేక్ ముజిబుర్‌కు అధికారాన్ని అప్పగించడానికి నిరాకరించారు. ఈ చర్య తూర్పు పాకిస్తాన్‌లో స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లింది. షేక్ ముజిబుర్ 1971 మార్చి 26న స్వాతంత్ర్యం ప్రకటించారు. దీని తర్వాత బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్ సైన్యంపై 9 నెలల పాటు జరిగిన రక్తపాత యుద్ధంలో పాల్గొన్నారు, దీనిని బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అని పిలుస్తారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం ప్రకటించుకునే ముందు రాత్రి, ప్రధాన నగరాలను తమ ఆధీనంలోకి తీసుకోవడం ద్వారా బెంగాలీ జాతీయవాద ఉద్యమాన్ని అరికట్టే ప్రయత్నంలో పాకిస్తాన్ ఆపరేషన్ సెర్చ్‌లైట్ అనే సైనిక చర్యను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్ సాయుధ దళం అనేక మంది బంగ్లాదేశీ జాతీయవాదులను హత్య చేసింది. లక్షలాది మంది బెంగాలీ మహిళలపై పాకిస్తాన్ దళాలు సామూహిక అత్యాచారాలు చేశారు. ఈ విస్తృత హింస ఫలితంగా బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం జరిగింది. 9 నెలల యుద్ధంలో పెద్ద రక్తపాతం జరిగింది. భారతదేశం 1971 డిసెంబర్ 3న బంగ్లాదేశ్ వైపు యుద్ధంలో చేరింది. 1971 డిసెంబర్ 16న పాకిస్తాన్ లొంగిపోయింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఈ చర్య అతిపెద్ద సాయుధ సిబ్బంది లొంగిపోవడంగా మిగిలిపోయింది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం ఫలితంగా బంగ్లాదేశ్ పశ్చిమ పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం పొందింది, అయితే ఇది 3 మిలియన్లకు పైగా ప్రాణాలను బలిగొంది.

బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం ఫలితంగా దక్షిణాసియా భౌగోళిక రాజకీయ దృశ్యం మారిపోయింది బంగ్లాదేశ్ స్వేచ్ఛా స్వతంత్ర దేశంగా ఆవిర్భావం ప్రారంభమైంది. స్వాతంత్ర్య దినోత్సవం బంగ్లాదేశ్‌లో జాతీయ సెలవుదినం.

సుగుణ శేఖర్ రెడ్డి గుమ్మళ్ల (ఫ్రీలాన్స్ జర్నలిస్ట్)

సమయపాలనతోనే లక్ష్యసాధన

జీవితంలో ప్రతి మనిషి కొన్ని లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఆ లక్ష్యాల సాధనకోసం కృషి చేయాలి. జీవితాంతం లక్ష్యాల కోసం పరుగులు తీయకుండా నిర్ణీతసమయంలోనే నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించాలి. అప్పుడే విజేత అవుతాడు. ప్రతి పనిని నిర్ణీతసమయంలో ముగించడానికి డెడ్‌లైన్ ఏర్పరచుకోవాలి. విద్యార్థులు పరీక్ష రాయడానికి మూడుగంటల సమయం ఇస్తారు. ఇచ్చిన సమయంలో సమాధానాలు మొత్తం రాయగలిగిన నేర్పు ఉండాలి. పరీక్షల్లో ఎక్కువ ఎక్కువ సమయం కేటాయించరు. ప్రతి పనికి ఓ గడువు తప్పనిసరి. ఆ గడువులోగా పనిపూర్తి చేయడానికి సమయపాలన అవసరం.

చిన్న తనంలో సమయపాలన గురించి నేర్చుకున్న విషయాలు ఎవరు గుర్తుపెట్టుకుని పాటిస్తారో వారు మాత్రమే తమ లక్ష్యాలను సాధించగలరు. ఆఫీసుకు సమయానికి రావడం సమయం ముగిసేలోపే పని ముగించేవారే పని మంతులు. ఇందుకు భిన్నంగా చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆఫీసు సమయం అయిపోయినా పనులు చేస్తూ కనిపిస్తారు. ప్రైవేటు సంస్థల్లో అనుకున్న సమయానికి పని పూర్తిచేయాలి. అయితే ప్రభుత్వ ఆఫీసుల్లో సరైన నియంత్రణ కలిగి చర్యలు ఉండవు కనుక గడువు దాటికూడా పనులు ముగించరు. పైగా ఆఫీసు పనులు ఆ వేళల్లో చేయాల్సిన పనులు ఆఫీసు ముగిసిన తర్వాత చేస్తూ అదనంగా ఓవర్‌టైం చెల్లించాలని డిమాండ్ చేస్తుంటారు. అభివృద్ధి చెందిన దేశాలకన్నా మనదేశంలోనే ఈ జాడ్యం ఎక్కువ. గడువులోపు పనులు చేయలేకపోవడం వలనే అభివృద్ధి చెందలేకపోతున్నాం. చెప్పిన సమయంలో పనులు పూర్తి చేయలేనివారు వాయిదా వేసేవారు జీవితంలో విజయం సాధించలేరు. అలాంటివారు తమ సమస్య నుండి బయటపడి లక్ష్యాలను సాధించాలంటే సమయపాలన పాటించాలి. గడువు అనగానే భయపడడం అనవసరం. గడువు అనేది అవసరమనే విషయం ముందుగా అంగీకరించాలి. ఆ విషయం మనసులో స్థిరపరచుకోవాలి. అక్షర నుంచి ఆ పని చేయగలనని అనుకోవాలి. గడువు తేదీకన్నా ముందుగానే పనులు ముగించేలా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి లక్ష్యం సాధించడానికి మనకు మనమే ఒక సమయాన్ని నిర్ణయించుకుంటే గడువులోగా పనిని ముగించే వీలుంటుంది. ఒకసారి లక్ష్యం ఎంత కాలంలో ముగించాలో నిర్ణయించుకున్నాక అది సాధించడానికి ఏంచేయాలి ఎలా చేయాలి ఆ పనిని ఎన్ని భాగాలుగా విడగొట్టి చెయ్యాలన్నది నిర్ణయించుకోవడం అవసరం. పనులను సమర్థంగా చేయడంలో కిటుకు ఆ పనులను ప్రాధాన్యతా క్రమంలో అమర్చుకోవడంలోనే ఉంటుంది. మనం చేయాల్సిన అన్ని పనులపైనా ఇష్టం ఉండకపోవచ్చు. కానీ లక్ష్యసాధనలో భాగంగా కొన్ని ఇష్టంలేనివాటిని కూడా చేయాలి ఉంటుంది. అటువంటి ఇష్టంలేని పనులను ముందుగా ముగించడం మందిదంటారు నిపుణులు. అప్పుడు ఇష్టమైనవాటిని సంతోషంగా చేసుకోగలుగుతారు.

-యామిజాల జగదీష్

చరిత్రలో ఈ రోజు (మార్చి 26)

సంఘటనలు:

1971 : పాకిస్థాన్ నుండి తూర్పు పాకిస్థాన్ స్వాతంత్ర్యం పొంది బంగ్లాదేశ్గా అవతరించింది. (బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దినోత్సవం)

1977: భారత లోక్ సభ స్పీకర్‌గా నీలం సంజీవరెడ్డి పదవి స్వీకారం

2000: రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ ఎన్నిక

2008: భూటాన్లో తొలిసారిగా జరిగిన ప్రజాస్వామ్య ఎన్నికలలో గెలిచి జిగ్మీ థిన్లే ప్రధానమంత్రి పదవిని చేపట్టారు.

జననాలు:

1872: దివాకర్ల తిరుపతి శాస్త్రి, పండ సంస్కృత, తెలుగు గ్రంథాలు, నాటకములు, అనువాదాలు రాశారు.

1875: మాక్స్ అబ్రహామ్, జర్మన్ భౌతిక శాస్త్రవేత్త.

1912: పండితారాధ్యుల నాగేశ్వరరావు, పత్రికారచయిత, సంపాదకులు

1933: ఆచార్య కుబేర్ నాథ్ రాయ్, రచయిత.

1965: ప్రకాష్ రాజ్, దక్షిణ భారతదేశానికి చెందిన నటుడు.

1972: మధుబాల, భారతీయ చలన చిత్ర నటి

మరణాలు:

1797: జేమ్స్ హట్టన్ స్కాటిష్ తత్వవేత్త, ప్రకృతి ప్రియుడు

1990: బెంగుళూరు లత , కన్నడ, తెలుగు చిత్రాల గాయని

1991: ఆర్.సుదర్శన్, సంగీత దర్శకుడు

2006: అనిల్ బిశ్వాస్, రాజకీయవేత్త (పశ్చిమ బెంగాల్ సీపీఎం నేత)

పంచాంగం

బుధవారం 26-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. ద్వాదశి రా. 1.44
నక్షత్రం : ధనిష్ఠ రా. 2.30
వర్జం : ఉ. 7.36 ల 9.07

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్
vspnews4@gmail.com
వాట్సాప్ నంబర్ : 9100986585.

ఐపీఎల్ సీజన్‌లో ధోనీ స్ఫూర్తితో మెన్ ఆఫ్ ప్లాటినమ్ జ్యూవెలరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఐపీఎల్ సీజన్ ఊపందుకుంది. తలా మరోసారి ఎల్లో జెర్సీ వేసుకుని ముందు కొచ్చాడు. ధోనీ అభిమానులకు ఇది కేవలం క్రికెట్ కాదు.. విశ్వాసపు పునాదుల మీద నిర్మించిన తిరుగులేని బంధం. ఇది ఎప్పటికీ నిలిచిపోతుంది. ఈ సీజన్‌లో ధోనీ అభిమానుల కోసం ప్రత్యేకంగా మెన్ ఆఫ్ ప్లాటినమ్ ఎక్స్ ఎంఎస్ ధోనీ స్కిన్నీవర్ ఎడిషన్ ఆవిష్కరించారు.

కేవలం ఆభరణాల కంటే, అభిమానులు తమ విధేయతను ధరించడానికి, ధోనీ వారసత్వాన్ని జరుపుకోవడానికి వారు ఎక్కడికి వెళ్లినా అతని సాటిలేని స్ఫూర్తిని తీసుకువెళ్ళడానికి ఇది ఒక మార్గం. 95% ప్లాటినంతో రూపొందించిన ప్రతి ఆభరణాన్ని శుభ్రమైన, బోల్డ్ లైన్లు, మినిమలిస్ట్ సొందర్యంతో నిర్వచించాయి. అన్నింటిలో ధోనీ సంతకం చెక్కారు. ఇది బోల్డ్ బ్రాస్ లెట్ అయినా, సొగసైన గొలుసు అయినా, స్టేట్ మెంట్ రింగ్ అయినా, ప్రతి డిజైన్ దాని కాలాతీత ఆకర్షణతో అధునాతనతను పునర్నిర్వచిస్తుంది. ఈ ఐపీఎల్ సీజన్ లో, మీరు ఎక్కడికి వెళ్లినా ధోనీ లెజెండరీ స్ఫూర్తిని తీసుకువెళ్ళే ప్లాటినం ఆభరణాలతో మీ గేమ్ డే లుక్ లో ముందు వరుసలో ఉంటారు.

ఈ కలెక్షన్ గురించి ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ, "నా క్రికెట్ ప్రయాణంలో ప్రతి సవాలు, విజయం, పాఠం నన్నిలా రూపొందించాయి. జీవితంలో, మైదానంలో నాకు మార్గనిర్దేశం చేసే విలువలను ఇవి పెంపొందించాయి. ప్లాటినం చాలా అరుదైన, ప్రతి సవాలును అధిగమించడానికి అవసరమైన మనస్తత్వంలా రూపొందింది. నా దృష్టిలో ప్లాటినం ఆభరణాలు ధరించడం ఓర్పుకు నిదర్శనం. అదే మెన్ ఆఫ్ ప్లాటినమ్ తో భాగస్వామ్యానికి ప్రత్యేకత. ఈ కలెక్షన్ లోని ప్రతి భాగం క్షణిక పోకడలకు అతీతంగా ఉంటుంది. ఇది కాలాతీతం. పట్టుదల, స్వీయ వ్యక్తీకరణ, ముందుకు సాగాలనే తపన" అన్నాడు.

దీన్ని ధరించే వారిలో గొప్పతనాన్ని ప్రేరేపించేలా రూపొందించిన మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోనీ స్కిన్నీవర్ ఎడిషన్ లోని కొన్ని ఆభరణాలను ఇక్కడ చూడండి. మీరు స్టాండ్స్ నుంచి ఉత్సాహపడుతున్నా, లాంజ్‌లో మ్యాచ్ థ్రిల్‌ను ఆస్వాదిస్తున్నా లేదా ప్రత్యేక స్క్రీనింగ్ వేస్తున్నా మీ గేమ్-డే లుక్ ఆత్మవిశ్వాసం, శైలి, విడదీయలేని విజయ స్ఫూర్తిని ప్రతిబింబించే నగలతో అప్‌గ్రేడ్‌షన్‌కు అర్హమైనది.

Spoken English -10

6. WHAT'S THE WEATHER LIKE? / HOW'S THE WEATHER? - వాతావరణం ఎలా వుంది?

Hot and humid.-చేడిగా,తేమగా వుంది.

("Humid" means there is a lot of water vapor in the air.)

It's pouring – take an umbrella.- వర్షం భారీగా కురుస్తోంది. గొడుగు తీసుకు రా.

("Pouring" means raining very heavily.)

A little chilly – you might wanna bring a jacket.- కొద్దిగా చలిగా వుంది. జికెట్ తీసుకు రా.

("Chilly" means a little bit cold.)

Gorgeous – a perfect summer day!- అసలైన వేసవి రోజు

It's quite cold – make sure to bundle up.- చలిగా వుంది. వెచ్చదనాన్ని ఇచ్చే వస్త్రాన్ని కప్పుకుండాం!.

("Bundle up" means to wear warm clothing for protection against the cold.)

7. WHAT TIME IS IT? / DO YOU HAVE THE TIME?- సమయం ఎంత?

It's ten o'clock.- పది గంటలైంది

It's half past four. - నాలుగన్నర

(This means "4:30

It's a quarter to twelve.- 11:45 అయ్యాంది.

"(A quarter" is 15 minutes – so this means "11:45")

Let me check my phone.- నా ఫోన్ ను చెక్ చేసుకోనివ్వండి.

Sorry, I don't know.- సారీ నాకు తెలియదు.

8. CAN I HELP YOU? / DO YOU NEED ANY HELP?- నేను నీకు సహాయం చేయవచ్చునా?/నీకు ఏదైనా సహాయం కావాలా?

This is a question that you might hear from an employee or salesperson in a store.- ఈ ప్రశ్నను నీవు ఒక షాపులో పనిచేసే ఉద్యోగి కానీ సేల్స్ పర్సన్ నుంచి గానీ వినగలవు

No thanks, I'm just browsing.- లేదు, నేను ఇప్పుడు వస్తువులను చూస్తున్నాను.

("Browsing" means looking casually at the items.)

Yes – do you have this in a larger size?- అవునూ, ఇవి పెద్ద సైజువి మీ దగ్గర వున్నవా?

Yes – where are the try-on rooms?- అవును, బట్టలు వేసుకొనే గదులు ఎక్కడ వున్నాయి ?

("Try-on rooms" means the place where you can put on the clothes to see if they are the right size and if you like them.)

Yeah, can you tell me how much this is?- దీని ధర ఎంతో చెప్పగలరా?

Yeah, I'm looking for something under 1000/-----1000/- రూ. కంటే తక్కువుగా వున్న వాటిని నేను చూస్తున్నాను.

9. HOW'S IT GOING?- ఎలా నడుస్తోంది?

Great! Couldn't be better!-; అద్భుతం. అంతా బావుంది.

(This means that everything is excellent.)

Fine. How are things with you?- బావున్నాయి. నీ దగ్గర పరిస్థితులు ఎలా వున్నాయి?

Not bad.-- అంతా మంచిగానే ఉన్నవి

(This means that things are OK.)

I can't complain.- నేను ఫిర్యాదు చేయలేను.

Do you really wanna know?- నీవు నిజంగా తెలుసుకోవాలను కుంటున్నావా?

(Normally when people ask "how's it going?" they expect a positive response like "fine" or "good." If you say "Do you really wanna know?" it means that things are going badly, but you are not sure if the other person wants to listen to your problems or not.)

10. HOW ARE YOU FEELING?- నీవు ఎలా ఫీల్ అవుతున్నావు?

Great! Never better.- గొప్పగా ! పర్వాలేదు.

I'm all right.- నేను బాగానే వున్నాను.

Like I need a vacation.- నాకు వెకేషన్ అవసరమా?

A little depressed.- కొద్దిగా ఒత్తిడికి గురయ్యా!

Really awful.- నిజంగా భయంకరం.

(You can say you're feeling "awful" for both physical and emotional pain.)

By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250

28, 29, 30 తేదీల్లో ఆకెళ్ళ నాటికోత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని వి వి రమణ రైతు భారతి ఆడిటోరియంలో ఉగాది సందర్భంగా శ్రీమతి జ్యోతి సరళ స్మారక కళా పరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ కథా రచయిత ఆకెళ్ళ సూర్యనారాయణ నాటికల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ తెలిపారు. మంగళవారం రైతు భారతిలో రత్నాకర్ మాట్లాడారు. డైమండ్ హిట్స్ వ్యవస్థాపకులు మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు సౌజన్యంతో 1975 మున్సిపల్ స్కూల్ పూర్వ విద్యార్థుల సహకారంతో శ్రీమతి జ్యోతి సరళ స్మారక కళాపరిషత్ నాటికల ఉత్సవములు ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహింపబడతాయన్నారు. ఈ సందర్భంగా ఆకళ్ళ నాటిక ఉత్సవాల ఆహ్వాన పత్రికను రత్నాకర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నాటికోత్సవాలలో ఆకెళ్ళ సూర్యనారాయణ పిరచిత ప్రసిద్ధ నాటికలను ఇక్కడ ప్రదర్శించడం జరుగుతుందన్నారు. మూడు రోజులపాటు రోజుకు రెండు నాటికలు చొప్పున మొత్తం ఆరు నాటికలను ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఈ నాటికలు ప్రదర్శన అవుతాయని ముఖ్యంగా ఉగాది రోజున ఆకెళ్ళ సూర్యనారాయణ ని ప్రత్యేకంగా ఆహ్వానించి ఉగాది పురస్కారాలు సందర్భంగా సత్కరించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈనాటికల్లో 28వ తారీఖున పెద్దలకు మాత్రమే అనే నాటిక, సహ ప్రయాణం అనే నాటిక, 29వ తారీఖున జీవనవేదం మరియు జరుగుతున్న కథ అనే నాటికలు, 30వ తారీఖున రేపటి శత్రువు, కొత్త సైన్యం అనే ఆయన నాటికలు ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. వీటి యొక్క నిర్వహణ సారథ్యం పి సి హెచ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

కళాపరిషత్ నిర్వాహకులు పిసిహెచ్ నాయుడు మాట్లాడుతూ ఆకెళ్ళ నాటికలు విదేశాల్లో కూడా ప్రాచుర్యం పొందాయని తెలిపారు. ఆకెళ్ళ రచించిన నాటికలలో నటించి అఖిల భారత స్థాయిలో మూడు పర్యాయాలు బహుమతులు పొందాను అన్నారు. ఆయన నాటికలు కుటుంబానికి దగ్గరగా వాస్తవంగా ఉంటాయని అన్నారు. తల అభిమానులు ఈ నాటికలను తిలకించి ఆదుకుదరం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలోనాటికల నిర్వహకుడు కే యం నాయుడు, విల్లూరి రామ నాయుడు, దేవాదుల శివాజీ, విల్లూరి రాము,శిలపరశెట్టి బాబి, జి. కన్న బాబు, వి.వి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసన కేంద్రాలుగా అంగన్వాడీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- శిశు సంక్షేమ శాఖ పీడీ శాంతి కుమార్...ఐ అంగన్వాడీ కేంద్రాల్లో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని శిశు సంక్షేమ విశాఖపట్నం ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జయ దేవి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెందుర్తి మండలం పెందుర్తి ప్రాజెక్టు ఆఫీస్ పోషణ్ బి పదాయి బిపై అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం జరిగిన శిక్షణా తరగతులకు పీడీ జి. జయదేవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పారదర్శక బలోపేతానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలను అభ్యాసన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అంగన్వాడీ టీచర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు అంగన్వాడీ చిన్నారుల్లో నవచైతన్య తీసుకురావడం, వారు చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించడం, సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పీడీ చెబుతూ అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను బోధించేలా విద్యపై అంగనవాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణా తరగతులను అంగన్వాడీ కార్యకర్తలంతా సద్వినియోగం చేసుకుని అవగాహన కల్పించుకోవాలని ఆమె సూచించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి %ణ% నీలవేణి మాట్లాడుతూ చిన్నారులకు విద్యను ఏ విధంగా బోధించాలన్న దానిపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే తద్వారా వారికి సులువైన మార్గంలో చదువు చెప్పగలుగుతామన్నారు. అందువల్లే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయని వివరించారు. ఈ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్ గా సూపర్వైజర్లు వి వి గీతా లక్ష్మి, ఎ లక్ష్మి, ఎం లక్ష్మి దేవి భేగం వ్యవహరిస్తున్నారు.

'మెడికవర్' మెగా మెడికల్ క్యాంపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం మెడికవర్ హాస్పటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆరోగ్య విభాగం కన్సీనర్ టీ కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రతినెల జరుగుతున్న మెడికల్ క్యాంపు లో భాగంగా ఈ మెడికల్ క్యాంపు నిర్వహించామని చెప్పారు. బీపి, షుగర్, ఈసీజీ, పళ్ళు, కళ్ళు తదితర పరీక్షలతో పాటు మహిళలకు గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కన్సీనర్ పద్మనాభ రాజు ప్రారంభించారు మెడి కవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ క్రావెల్ కుమార్, డాక్టర్ విజయ్ రోగులనిర్ పరీక్షించారు. శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి చీఫ్ టెక్నీషియన్ రాజు కంటి పరీక్షలు చేశారు. 150 మంది పేషెంట్లకు పరీక్షలు చేశారు. పది మంది పేషెంట్ల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడానికి పేర్లు తీసుకున్నారు.

మెడికవర్ కవర్ హాస్పిటల్స్ ఇంచార్జ్ శిరణ్ డివైఎఫ్ఐ నాయకులు సంతోష్ , త్రైలజ నిబలియ నాయకులు వై రాజు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి వి ఏవి నాయకులు ఐజే శేషు మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నుంచి ఎస్ కళాధరం తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ వాల్ రీప్రెష్ వేసవి కోసం భారతదేశంలో

గ్లోబల్ బ్రాండ్ ట్విస్టర్ ప్రారంభం

నేపనల్, (విశాఖ సమాచారమ్):- ఐకానిక్ ఐస్ క్రీములు, స్తంభింపచేసిన డెజర్టులు ప్రసిద్ధి చెందిన 100 సంవత్సరాలకు పైగా ఆనందాన్ని వ్యాప్తి చేసే వారసత్వంతో, క్వాలిటీ వాల్ తన కొత్త ట్విస్టర్ బ్రాండ్ ప్రారంభదేశంలో ప్రారంభించినట్లు ప్రకటించినందుకు ఆశ్చర్యపోతోంది. ప్రత్యేకమైన మూడు-లేయర్డ్ స్టిక్ డిజైన్ కోసం ఆనాదరణ పొందిన ట్విస్టర్ రిఫ్రెష్‌మెంట్‌లో అంతిమ మలుపును వాగ్దానం చేస్తుంది, ప్రతి కాటుతో రుచి మొగ్గలను చూస్తుంది.

ట్విస్టర్, యునిలివర్ యొక్క పోర్ట్‌ఫోలియో నుండి ఒక ఐకానిక్ బ్రాండ్, 25 కి పైగా దేశాలలో ఇష్టమైన వేసవి రిఫ్రెషర్‌గా కొనసాగుతోంది. భారతీయులలో వేడి వేసవి సమయంలో రిఫ్రెష్ స్ట్రీట్ యొక్క అవసరాన్ని గుర్తించి, క్వాలిటీ వాల్ కొత్త ట్విస్టర్‌ను రెండు ఉత్తేజకరమైన వైవిధ్యాలలో ప్రవేశపెడుతోంది. ట్విస్టర్ మామిడి - మామిడి మరియు క్రీమ్ వనిల్లా యొక్క స్విర్ల్డ్ ఐస్క్రీం స్ట్రాబెర్రీ కోర్ మరియు ట్విస్టర్ పైనాపిల్ చుట్టూ చుట్టి - క్రీమ్ పైనాపిల్ మరియు పుల్లని నిమ్మకాయ యొక్క స్విర్ల్డ్ ఒక చిత్రిన స్ట్రాబెర్రీ కోర్ చుట్టూ చుట్టబడి ఉంటాయి.

తేలికో రిఫ్రెషర్ కోసం చూస్తున్న యువ భారతీయులను ట్విస్టర్ లక్ష్యంగా చేసుకున్నారు! ఇది నిజమైన పండ్ల రసం మరియు జింగ్ యొక్క మూడు పొరలతో తయారు చేయబడిందిమీ ఈ సరదా కర్ర ప్రతి కాటులో రుచుల పేలుడును అందిస్తుంది. దీని ప్రత్యేకమైన ఆకారం ప్రతి సేవకు 65 కేలరీల కంటే తక్కువ ఉన్న యువ వినియోగదారులను ఆకర్షపరిచేలా రూపొందించబడింది.

వేసవి కాలం యొక్క ఆనందాన్ని జోడిస్తూ, క్వాలిటీ వాల్ భారతదేశంలో మొదటి రకమైన ప్రమోషన్‌ను విడుదల చేస్తోంది, ఇందులో వినియోగదారులకు '30 లక్షలు ఉచిత మంచు క్యాండీల 'నుండి గెలిచే అవకాశం లభిస్తుంది. ఈ ఉత్తేజకరమైన ఆఫర్‌ను భారతదేశం అంతటా 1 లక్షలకు పైగా దుకాణాలలో మైమోచించవచ్చు.

క్వాలిటీ వాల్ జబీవల ట్విస్టర్ కోసం కొత్త మల్టీ -మీడియా ప్రచారాన్ని కూడా ప్రారంభించింది

ఏసీ డీల్స్‌పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కొనడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైలర్ వరల్డ్‌వైడ్ రూపొందించిన ఫ్లిప్‌కార్ట్ యొక్క ఈ ప్రచారం, అతిశయోక్తిగా కనిపించినప్పటికీ సంబంధిత పరిస్థితుల ద్వారా మందుబిందలు కలిగించే చికాకును సున్నితమైన హాస్యంతో ఆకట్టుకునే రీతిలో చెల్లదిస్తూనే, ఫ్లిప్‌కార్ట్ యొక్క చల్లదనపు పరిష్కారాలు అవసరమైన ఉపశమనాన్ని అందించే వరకు, ఉత్తమ క్షణాలను కూడా ఆనందింపలేమని ఈ ప్రచారం తెలుపుతున్నామని ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు.

చెమటలు కక్కించే వేడి నుండి పెరుగుతున్న కోపాల వరకు , భారతీయ గృహాలు ఎదుర్కొంటున్న వేసవి సవాళ్లను చెల్లదిస్తూ ఫ్లిప్‌కార్ట్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ఈ ప్రచారం రోజువారీ మనకు కనిపించే అంశాలనే ప్రదర్శిస్తుందనీ, ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు , కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి , చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం చెల్లదిస్తుందన్నారు.

ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ. 26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు.

"ఫ్లిప్‌కార్ట్ వద్ద , 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' ప్రచారంతో ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ద్వారా, దేశవ్యాప్తంగా గృహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఎయిమ్స్ మంగళగిరిలో ఖాళీలు

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మంగళగిరి ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. ఏప్రిల్ 1వ తేదీ అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావచ్చు.

పోస్టు పేరు - ఖాళీలు

1. కౌన్సిలర్: 01
2. ప్రాజెక్టు అసిస్టెంట్: 01
3. ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్: 02

మొత్తం ఖాళీల సంఖ్య: 04

ఐటీటీఏ స్పోర్ట్స్‌కోటాలో 133 కానిస్టేబుల్ ఖాళీలు

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఎస్సీ, ఎంఎస్‌డబ్ల్యూలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: కౌన్సిలర్, ప్రాజెక్టు అసిస్టెంట్‌కు 35 ఏళ్లు, ప్రాజెక్టు టెక్నికల్ ఆఫీసర్‌కు 40-45 ఏళ్ల లోపు ఉండాలి.

జీతం: నెలకు కౌన్సిలర్, ప్రాజెక్టు అసిస్టెంట్‌కు రూ. 23,515, ప్రాజెక్ట్ టెక్నికల్ ఆఫీసర్‌కు రూ.26,500.

ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా.

ఇంటర్వ్యూ తేదీ: ఏప్రిల్ 1

ఐజీఐఆర్ఐలో ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్ ఖాళీలు

మహారాష్ట్ర వార్ధాలోని మహాత్మ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రూరల్ ఇండస్ట్రియలైజేషన్.. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీల వివరాలు:

1. ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్ (రూరల్ కెమికల్ ఇండస్ట్రీస్)- 01
2. ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్ (మేనేజ్‌మెంట్ అండ్ సిస్టమ్)- 01

అర్హత: కంప్యూటర్ సైన్స్/ అప్లికేషన్/ బన్సర్మేషన్ టెక్నాలజీ/ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్/ కంప్యూటర్ ఇంజినీరింగ్ తదితరాల్లో ఎంబీఏ, మాస్టర్ ఇన్ మేనేజ్‌మెంట్, పీజీ లేదా తత్సమాన విద్యార్హతతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.

ఎయిమ్స్ మంగళగిరిలో ఖాళీలు

వయోపరిమితి: 50 ఏళ్లు మించకూడదు.

ఎంపిక ప్రక్రియ: ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: 05.04.2025.

సమీర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్ ఉద్యోగాలు

భారత ప్రభుత్వరంగ సంస్థకు చెందిన కోల్‌కతాలోని సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ రెసెర్చ్(సమీర్).. ఒప్పంద ప్రాతిపదికన కింది ప్రాజెక్ట్ స్టాఫ్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు- ఖాళీలు

రిసెర్చ్ సైంటిస్ట్ (ఆర్ఎఫ్ అండ్ మైక్రోవేవ్స్)- 01

రిసెర్చ్ సైంటిస్ట్ (ఫిజిక్స్)- 01

ప్రాజెక్ట్ అసిస్టెంట్ (ఫిజిక్స్)- 01

ప్రాజెక్ట్ టెక్నీషియన్ (ఫిట్టర్)- 01

ప్రాజెక్ట్ టెక్నీషియన్ (టర్నర్)- 01

ప్రాజెక్ట్ టెక్నీషియన్ (మెషినిస్ట్)- 01

మొత్తం ఖాళీల సంఖ్య: 06.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీటెక్, డిప్లొమా, డిగ్రీ, బీఈ/ బీటెక్/ ఎంఇ/ బీకాం, ఎంటెక్, ఎంఎస్సీతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంజీఐఆర్ఐలో ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్ ఖాళీలు

జీతం: నెలకు సీనియర్ సైంటిస్ట్ పోస్టుకు రూ.32,000బీ ప్రాజెక్ట్ అసిస్టెంట్‌కు రూ.19,000బీ ప్రాజెక్ట్ టెక్నీషియన్-ఏకు రూ.17,100బీ ప్రాజెక్ట్ టెక్నీషియన్- బికు రూ.21,100.

వయోపరిమితి: సీనియర్ సైంటిస్ట్‌కు 30ఏళ్లబీ ప్రాజెక్ట్ అసిస్టెంట్-ఏ, ప్రాజెక్ట్ టెక్నీషియన్-బీకు 25ఏళ్లు, ప్రాజెక్ట్ టెక్నీషియన్-బీకు 35ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: పోస్టును అనుసరించి, రాత పరీక్ష/ స్క్రీనింగ్ టెస్ట్/ స్కిల్ టెస్ట్, దరఖాస్తుల షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు చివరి తేదీ: 11-04-2025.

ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్టార్టప్స్‌పై ప్రత్యేక సదస్సు - వ్యక్తిగత ప్రతిభ - కొత్త అవకాశాలకు మార్గం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో సోమవారం ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ స్టార్టప్స్‌పై ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఈ ఓ డా. కే. సుశీల బ్రున్హామ్ ముఖ్య అతిథిగా హాజరై తన విలువైన సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో అన్ని రంగాల్లో తీవ్రమైన పోటీ ఉందని తెలియజేశారు. విద్యార్థులు తమ సృజనాత్మకత, తెలివితేటలను పెట్టుబడిగా ఉపయోగించుకొని, యాంట్రప్రెన్యూర్షిప్ మరియు స్టార్టప్‌ల ద్వారా ఉన్నత శిఖరాలను సాధించవచ్చని పేర్కొన్నారు. "యాంట్రప్రెన్యూర్షిప్‌కు వయస్సు అడ్డంకి కాదని, చిన్న వయసులోనే విశేష విజయాలు సాధించగలమని డా. ఆయేషా ప్రజా యాంట్రప్రెన్యూర్‌గా నిలిచిన ఉదాహరణ ద్వారా మనకు స్పష్టమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సు సందర్భంగా ప్రిన్సిపాల్ డా . ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ, యాంట్రప్రెన్యూర్షిప్ మరియు స్టార్టప్‌ల ప్రముఖ్యతను వివరించారు. వారు యువతలో కొత్త ఆలోచనకు ప్రోత్సాహం ఇచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. "నూతన అవిష్కరణలు, పరిశోధన, మరియు సాంకేతికత అనేవి సమాజ అభివృద్ధికి కీలకం. విద్యార్థులు తమ క్రియేటివ్ ఆలోచనలను ప్రయోగించి, స్టార్టప్‌ల ద్వారా వాటిని వాస్తవ రూపంలోకి తీసుకురావాలిత సదస్సులో ఇన్నిట్యూట్ సీఎస్ఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి, ఈవెంట్ కన్వీనర్ డా. కే. సుజాత మాట్లాడుతూ, స్టార్టప్‌ల అభివృద్ధి ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగ సంస్థలు వివిధ విధానాలను అందిస్తున్నాయని తెలిపారు."ప్రస్తుతం స్టార్టప్‌ల ప్రోత్సాహానికి అనేక అవకాశాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా, విశాఖపట్నంలోని ఏపీం టీబడ్ లో స్టార్టప్‌ల అభివృద్ధికి అవసరమైన వనరులు కల్పించడంతో పాటు స్థలాలను కేటాయిస్తున్నారు. ఈ అవకాశాలను యువ పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలి" అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని, స్టార్టప్‌ల పెరుగుదల, మార్కెట్ వ్యూహాలు, ప్రభుత్వ మద్దతు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా డా. సుసీలా బ్రున్హం చేతుల మీదుగా అనే " రియల్ వరల్డ్ అప్లికేషన్ ఆఫ్ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఫర్ ఎవరీవన్ " పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక సందర్భంగా కాష్మీరత్న డా. సుసీలా బ్రూన్హం గారికి ఇన్స్టిట్యూట్ చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ మరియు ఈవెంట్ కన్వీనర్ డా. కే. సుజాత గారు ఘనంగా సాళువ తో సన్మానించి మొమెంటో ని అందచేశారు

ప్రముఖ నిపుణురాలు డాక్టర్ సుశీలా బ్రహ్మ%హం ఇంక్యూబేటర్ల (ప్రముఖత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రయోజనాలు, మరియు స్టార్టప్‌ల అభివృద్ధి గురించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, స్టార్టప్‌లకు ఇంక్యూబేటర్లు కీలకమైన మద్దతును అందిస్తాయని, ఆవి నూతన వ్యాపారాలను గట్టి పునాదులపై నిర్మించేందుకు సహాయపడతాయని వివరించారు. ఇంకా, ఏఐ వినియోగం వ్యాపార ప్రణాళికలు, డేటా విశ్లేషణ, మరియు కస్టమర్ ఎంగేజ్మెంట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని ఆమె తెలిపారు. అలాగే, కొత్త సంస్థలు మార్కెట్‌లో నిలదొక్కుకోవడానికి కావాల్సిన వ్యూహాలు, టెక్నాలజీ ఉపయోగం, మరియు వినూత్న ఆలోచనల ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. ఆమె ప్రసంగం స్టార్టప్ రంగంలో కొత్త మార్గదర్శకంగా నిలిచింది.

వ్యక్తిగత ప్రతిభ - కొత్త అవకాశాలకు మార్గం

ఒకే వ్యక్తి అనేక విధులు నిర్వహించగల సామర్థ్యం పెరుగుతోంది. మెడరన్ టెక్నాలజీ, డిజిటల్ టూల్స్, మరియు ఆన్‌లైన్ వనరుల ద్వారా వ్యాపార నిర్వహణ సులభతరమవుతోంది. స్వయం ఉపాధి, స్టార్టప్ సాంస్కృతిక విప్లవం, మరియు ఫ్రీలాన్స్ వ్యవస్థలకు ప్రభుత్వాలు అందిస్తున్న మద్దతుతో, యువత తమ అభిరుచులకు అనుగుణంగా కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం పొందుతున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు - వ్యాపార వృద్ధికి బలమైన పునాదులు

ప్రభుత్వ పథకాల ద్వారా స్టార్టప్‌లకు ఆర్థిక సహాయం, మెంటరింగ్, మౌలిక వసతులు, రీసెర్చ్, డెవలప్‌మెంట్ మద్దతు లభిస్తోంది. ముఖ్యంగా "మేక్ ఇన్ ఇండియా", "స్టార్టప్ ఇండియా", మరియు ఇతర పథకాలు వ్యక్తిగత ప్రతిభను వాణిజ్యంగా మార్చే అవకాశం కల్పిస్తున్నాయి.

ప్రభుత్వ మద్దతును సద్వినియోగం చేసుకుంటూ, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకుంటే, ఒక్కరే వ్యాపారాన్ని సమర్థవంతంగా నడిపించగలరు. కొత్త ఆలోచనలను వ్యాపార ప్రణాళికలుగా మలుచుకుని, ప్రభుత్వ మద్దతుతో వ్యాపారంలో విజయాన్ని సాధించగల అవకాశాలు యువతకు విశాలంగా ఉన్నాయి. ఈ ఈవెంట్ లో సి యస్ ఈ డిపార్ట్మెంట్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సచివాలయంలో 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం

అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సయోనరా 2 కే 25 పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగపు మొదటి సంవత్సరం విద్యార్థులచే ఏప్రిల్ 8 న సీనియర్ విద్యార్థులకు ' ఫేర్వేల్ 2కె 25 సయోనర ' అను పేరుతో ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దానికి సంబంధించి వివిధ క్రీడా పోటీలను నిర్వహించాలని రోజువారీ కార్యక్రమాలను తెలిపే పోస్టర్ ను విడుదల చేసారు. ఈ నెల 26 న క్రికెట్,కబడీ, ఫన్నీ గేమ్స్,త్రో బాల్, 28 న వాలీబాల్, 29 న బ్యాడ్మింటన్,చెస్సను నిర్వహిస్తున్నట్లు విద్యార్థి ప్రతినిధులు తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విభాగపు అధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం, ప్రొ.సులేమాన్, ప్రొ.వీర్రాజు, డా.కె.సత్యనారాయణ, డా. హరీష్ , డా.రత్న రాజు, డా.టి.నాగరాజు, డా.పీవీ రామ్, డా.జి.ప్రసాద్, డా.జి.ప్రియాంక, డా.డి.రంగనాథ్ రాయ్, డా. వి.దంతేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యా విధానంపై సమత కళాశాలలో అవగాహన సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్యా విధానంలో వచ్చిన మార్పుల గురించి స్థానిక సమత కళాశాల సెమినార్ హాల్లో సింగిల్ మేజర్, సింగిల్ మైనర్ సబ్జెక్టుల ఎంపిక కోసం, కళాశాలలో కోర్సుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో అల్వార్లాస్ పబ్లిక్ స్కూల్ ప్లస్ టు విద్యార్థులకు నాలుగు సంవత్సరాల హానర్స్ డిగ్రీలో భాగంగా సింగిల్ మేజర్, సింగిల్ మైనర్ సబ్జెక్టుల ఎంపిక, స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు, స్కిల్ ఎన్హాన్స్మెంట్ కోర్సులు, మల్టీ డిసిప్లినరీ కోర్సులు, ఆడిట్ కోర్సులు, ఆప్షన్ మరియు ఆప్షన్ కోర్సులు మొదలైన నాటి గురించి వివరించడం, ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్, కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస రావు గారు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తా

కార్యకర్తలతో సివేరి.అబ్రహం

అనంతగిరి, (విశాఖ సమాచారమ్):- మండల కేంద్రంలో హరితా రెస్టారెంట్ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మాజీ ఎస్సీ ఎస్టీ సభ్యులు సివేరి అబ్రహం సోమవారం అట్టహాసంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అందుబాటులో ఉంటూ అరకు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమంలో పాల్గొంటాని, ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకలు ప్రజలకు చేరేవిదముగా కృషి చేస్తూ స్థానిక కూటమి నాయకులకు కార్యకర్తలు నియోజకవర్గం ఆరు మండలలో అలాగే మారుమూల ప్రాంతాలలో సైతం పర్యటించి టీడీపీ పార్టీ నియోజక వర్గంలో పూర్వవైభవం తీసుకు రావడానికి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమం ప్రతి యొక్కరికి అందేలా ప్రయత్నిస్తానని ప్రజల నుంది వినతిపత్రాలు స్వీకరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్రుష్టి కి తీసుకొని వెళ్లి ఆ సమస్యలు పరిస్కారం కోసం కృషి చేస్తానని అబ్రహం తెలిపారు.ఈ కార్యక్రమం లో అంటిపర్తి. బుజ్జిబాబు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొట్యాడ. అప్పారావు ఉమ్మడి విశాఖపట్నం జిల్లామాజీ వైస్ చైర్మన్ సదుర్తి. దొన్ను అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మోన్య. జోగులు యూనిట్ ఇంచార్జి నరకే. దయానిది చంద్ర రావు కిల్లో. కృష్ణ కిముడు. కలరాజు శెట్టి. జగన్నాథం కోనాపురం మాజీ ఉపసర్పంచ్ సెంబి.చిన్నయ్య మాజీ వార్డు మెంబర్ జన్ని. చిరంజీవి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని మెయిన్ రోడ్ చిన్న బజార్ వద్ద కొలువైయున్న శ్రీ సీతారామస్వామి ఆలయంలో వచ్చే నెలఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సందర్భంగా మంగళవారం ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలు కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో. శాశ్వత గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాథరావునాయుడు(జగన్), శాశ్వత ఆలయ అధ్యక్షులు. కె నారాయణ రావు మాస్టారు, కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి. దాసి రెడ్డి వెంకటేశ్వరరావు. సత్తివాడ దుర్గారావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు. తిమ్మా పాత్రుని వెంకటేష్, కార్యదర్శి. సిరసపల్లి రాజు, కోశాధికారి. పాముల ప్రసాద్. ఆలయ కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు(బాబు), ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

లోన్లు మంజూరు చేయాలని వినతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- నరసింహారావు పేట మదర్ థెరిసా పాలకాంగ్రేస పొదుపు సేవా సంఘం ఆధ్వర్యాడు కనిపెడ్డి అర్జున్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వికాస్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ను కలసి వినతిపత్రాన్ని సమర్పించారు. వికలాంగులమైన మాకు 21-9-2001 సంవత్సరం నుండి పొదుపు చేస్తున్నా , మదర్ థెరిసా ద్వాకా పొదుపు సేవా సంఘానికి సబ్సిడీలో లోన్లు ఇవ్వడం లేదనీ, వికలాంగుల సంక్షేమం కోసం సబ్సిడీ లోన్లు మంజూరు చేయవలసిందిగా కోరుచున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు 10 లక్షలు ఎటువంటి షూరిటీ లేకుండా బ్యాంక్ లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, సూకరాజు, కృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు ఉగాది పురస్కారాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ఉగాది పండుగను పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతిభావంతమైన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పతకాలు అందుకున్న పోలీసు అధికారులను అభినందిస్తూ, వారి సేవలను ప్రశంసించారు.జిల్లా పోలీసు శాఖలోని వివిధ విభాగాల్లో విశేష సేవలందించిన 8 మంది పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం, సేవా పతకాలు ప్రకటించింది. జిల్లా పోలీసు విభాగం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, క్రింది అధికారులకు ఈ గౌరవాన్ని అందజేసింది.ఉత్తమ సేవా పతకం అందుకున్న పోలీసు అధికారి బి.శ్రీనివాసరావు ఏఎస్ఐ, అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్,సేవా పతకాలు అందుకున్న పోలీసు అధికారులు ఎల్.మన్యరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్,ఆర్మ్డ్ రిజర్వు కె.భోజరాజు ఏఆర్ఎస్ఐ, ఆర్మ్డుడర్వు ఇ.జె.ఇ.జి. ప్రదీప్ కుమార్ ఏఎస్ఐ, అనకాపల్లి సిసిఎస్ పోలీస్ స్టేషన్,పి.సత్యనారాయణ- హెడ్ కానిస్టేబుల్, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్,వై.అనందరావు - హెడ్ కానిస్టేబుల్, ఏ.ఆర్,జి.కవిటి నాయుడు - కానిస్టేబుల్, ఏ.ఆర్,జి.రమణ - కానిస్టేబుల్, నర్సీపట్నం రూరల్,తమ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "ఈ గౌరవప్రదమైన పురస్కారాలు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిపాయి.

పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఇదే కర్తవ్యపరమైన జోష్‌తో పని చేసి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందించాలి" అని పేర్కొన్నారు.పోలీసు శాఖలో నిరంతరం నిబద్ధతతో పని చేస్తున్న ప్రతి పోలీసు అధికారికి ఇది ప్రేరణగా మారుతుందని, భవిష్యత్తులో మరింత మంది ఉత్తమ సేవలందించి పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

ఉగాది నాటికి చోడవరం రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

తెలుగుదేశం నేత రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి నుండి చోడవరం వెళ్లే రోడ్డు సమస్యలను తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ జిల్లా రోడ్డు మరియు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి నుండి చోడవరం, మాదుగుల, పాడేరు ప్రాంతాలకు వెళ్లే రోడ్డు అత్యంత దుర్భర పరిస్థితులల్లో గోతులమయమై పెద్ద పెద్ద కంతలతో ఉందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి సమస్య తీవ్రతని వివరించడం జరిగిందని, లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ కి, సూపరింటెండెంట్ ఇంజనీర్ కి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కూడా పంపించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రోడ్డపై ఉన్న గోతులవలనఅనేకప్రమాదాలుసంభవిస్తు న్నాయనారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రధాన రహదారులన్నిటిని గోతులు లేకుండా బాగు చేయాలని 800 కోట్లు నిధులు మంజూరు చేయడం మరియు అదనంగా 160 కోట్లు నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఉన్న అనకాపల్లి చోడవరం రోడ్డు మాత్రం గోతులు పూచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఇది పూర్తిగా అధికారులు తాలూకా నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రోడ్డుకు చుట్టుపక్కల ఉండే గృహస్థులకు దుమ్ము ధూళి వల్ల శ్వాస కోసం ఇబ్బందులు ఎదురవుతున్నారుని అన్నారు. అటువంటి నిర్లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం సహించదని, కాబట్టి ఉగాది కల్లా ఈ రోడ్డుపై ఉన్న గంతలను పూడ్చాలని తరువాత కొత్త రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులన్నీ ఉగాది కల్లా మొదలు కావాలని ఉగాది నుండి అనకాపల్లి చోడవరం మీదగా వెళ్లే ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తొడ్డపాటి చిన్న రాజారావు, వామాల కాశి, ఉండ్రాం కన్నారావు, కర్రి అప్పారావు, కాండ్రేగుల రవి కిషోర్, నందవరపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా యలమంచిలి

కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం అనకాపల్లి లో బి వెంకటేష్, వి. ఈశ్వరరావు అధ్యర్యంలో జరిగింది. ఈ సమావేశానికి విశాఖపట్నం ఉమ్మడి జిల్లా నుండి సుమారుగా 300 మంది విలేకరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో మాదుగుల నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా పనిచేసిన యలమంచిలి ధర్మారావును అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సంక్షేమానికి ఎల్లవేళలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన పెద్దలు గంట్ల శీను బాబు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో మాదుగుల నియోజకవర్గం నుండి వేగి రామారావు, కుబిరెడ్డి సన్నిబాబు, కె .రాచుకృష్ణ, నాగిరెడ్డి శ్రీనివాసరావు, కుబిరెడ్డి అర్జున్, ఎం అర్జున్, పల్ల అప్పారావు, శ్రీనాథ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు అందరూ ధర్మారావుకు అభినందనలు తెలియజేశారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- మంగళవారం అల్లిపురం రాజశేఖర్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభల లోగో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో చదువుకున్న చదువుకి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరుగుతుందని కానీ అవి ఏమి పట్టనట్టు పాలకులు వ్యవహరిస్తున్నారని కేవలం దేశ సంపదను అదాని,అంబానీ కి ఏవిధం గా కట్టబెట్టాలి అనే ఆలోచన తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ దేశప్రజల సమస్యలు అవసరం లేదని తెలిపారు. కులగణన పేరుతో మతాల మధ్య గొడవలు సృష్టించి నేటి పాలకులు పబ్బం గడుపుకుంటున్నారని నాపోయారు. స్వాతంత్ర ఉద్యమంలో ఏ పాత్ర లేనటువంటి ఆర్ఎస్ఎస్ వాడులు ఈ రోజు యువతకు ఆదర్శవంతులు అనే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చిత్ర పరిశ్రమనుకాషాయ ముకలు చేతుల్లో తీసుకొని చావా వంటి చిత్రాలుతో ఛత్రపతి శివాజీ, బొరంగ జేబు వంటి చరిత్రలను తప్పుగా చిత్రీకరించి దేశ ప్రజల్లో ముస్లిములను శత్రువులుగా చూపించిన ప్రయత్నం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజల్లో నిత్యం విద్వేషాలను నింపుతూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించకుండా వారి దృష్టిని మళ్లించి మరో వైపు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరువళిలో మే 15,16,17,17 జరగబోయే ఎ.ఐ.వై.ఎఫ్ జాతీయ మహాసభల్లో ఈ దేశంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కార్యచరణ రూపొందించడం అలాగే దేశంలో మతోన్మాద శక్తుల కుయుక్తులను ఎదుర్కొనేందుకు తిరువతి వేదికగా కానుంచని అన్నారు. జరగబోయే జాతీయ మహాసభలకు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.రాంబాబు కె. అచ్చుతరావు జిల్లా ఉపాధ్యక్షులు యు.నాగరాజు,మధు, నాయకులు శ్రీను,అశోక్ శివ,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక తీర్థ మహోత్సవం

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- కే. కోటపాడు మండలం గొందుపాలెం శివారు మురుగు పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిపారు. భక్తులు ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కీర్తిశేషులు పంటకు కృష్ణారావు గారి దివ్య ఆశీస్సులతో, అలాగే సమాజ మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురు వెంకటరావు మాస్టారు, మురు చిన్న ఈశ్వర్ రావు ఎల్ఐసి, మురు పెద ఈశ్వర్ రావు ఎల్ఐసి దొగ్గ అడివి నాయుడు, దొగ్గ వెంకట్రావు, దొగ్గ అర్జున్,వంటకు రమేష్, పవన్, గంగాధర్, బేర అప్పారావు, దొగ్గ సాగర్,వంటకు చంద్రహాసన్, దేవుడు బాబు, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పికిల్ బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖ వేదికగా ఈనెల 21, 22, 23 తేదీల్లో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద పికిల్ బాల్ టోర్నమెంట్ ను "బాటిల్ ఆఫ్ ది పాడిల్స్" పేరుతో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మంచి క్రీడా వాతావరణంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు సంబంధించి ఫైనల్స్ హైరాహైరోగా జరిగాయి. మెన్స్ సింగిల్స్, మెన్స్ డబుల్స్, మిక్స్ డబల్సు మూడు కేటగిరీల్లో ఈ ఆటలు నిర్వహించారు. మెన్స్ సింగిల్స్ లో హైదరాబాద్ కు చెందిన సమీర్ వర్మ, మిక్స్ డబుల్స్ లో విశాఖపట్నం కు చెందిన అనంత్ అండ్ హర్షిణి, మెన్స్ డబుల్స్ లో హైదరాబాద్ కు చెందిన సమీర్ వర్మ, ప్రజీత్ లు విజేతలుగా నిలిచారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల విశాఖకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఇటువంటి క్రీడా పోటీలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని కోరారు. టోర్నమెంట్ నిర్వాహకులు పూజిత, డాక్టర్ బొత్స సందీప్ లను అభినందించారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ పికిల్ బాల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కొండలు కొల్లగొట్టి.. రూ.కోట్లు కాజేసి

కాకినాడ, (విశాఖ సమాచారమ్):- పెద్దాపురం నియోజకవర్గం లోని రామేశంపేట, సూరంపాలెం, వాలుతిమ్మాపురం, కొండపల్లి, ఆనూరు గ్రామాల పరిధిలో రామేశంమెట్ట పేరుతో 579 ఎకరాల గ్రావెల్ కొండ ఉండేది. 1987లో ఎస్సీ కార్పొరేషన్ కింద 429 మంది రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వమే 79 బోర్లు వేసి సాగుకు ప్రోత్సాహాన్నిచ్చింది. ఇక్కడి మట్టి నిల్వలపై కొందరు కన్నేశారు. ఆసైన్డ్ భూములు చేతులు మారాయి. వైకాపా ప్రభుత్వంలో అక్రమ తవ్వకాలతో కొండలు మాయమయ్యాయి. నేటికీ తవ్వకాలు ఆపలేదు.

అనుమతి కొంత..తవ్వింది కొండంత

రౌతులపూడి మండలం చేట్లపాలెంలో ఓ కొండను కొల్లగొట్టారు. కాకినాడకు చెందిన వైకాపా నాయకుడి బినామీ సూత్రధారి. అధికారిక అనుమతులకు, ఇక్కడి తవ్వకాలకు పొంతన లేదు. గత అయిదేళ్లలో లక్షల మెట్రిక్ టన్నుల నల్లరాయి అక్రమంగా తరలింది. అక్రమార్కుడు కూటమి నేతకూ సన్నిహితుడు కావడంతో నేటికీ అదే పంథా..రూ.50 కోట్ల మైనింగ్ రాయల్టీ, జీఎస్టీ ఎగవేసినా చర్యలు లేవని సీఎంవోతోపాటు... మంత్రికి, నిఘా బృందానికి ఫిర్యాదు అందింది. క్వారీ జోలికి వెళ్లడానికి మైనింగ్ అధికారులు సాహసించడంలేదు.

గండేపల్లి పరిధి రామేశ్వరంపేట మెట్టలో కొండలు మాయమైన తీరు..

ఉమ్మడి జిల్లాలో పేదలందరికీ ఇళ్లు కింద గత ప్రభుత్వం 1,564 లేఔట్లు వేసింది. మెరక, అంతర్గత రహదారులకు పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, సామర్లకోట, ప్రత్తిపాడు, రాజానగరం, రాజమహేంద్రవరం, రంగంపేట, అనపర్తి, రావులపాలెం, కొత్తపేట మండలాల్లో కొండలు, చెరువుల్లో లక్షల క్యూబిక్ మీటర్లు మట్టి, గ్రావెల్ తవ్వకాలకు అనుమతి ఇచ్చింది. శాఖల పర్యవేక్షణ లేక పరిస్థితి గతితప్పింది. గత ప్రభుత్వాలు పేదల జీవనోపాధికి.. ఆసైన్డ్ భూములు, డి- ఫారం పట్టాలిస్తే..వాటిలోని మట్టి నిల్వలపై కన్నేసి తవ్వేస్తున్నారు.

వైకాపా ప్రభుత్వంలో మెరక పనులకు గ్రావెల్ 25.01 లక్షలు, మట్టి 56.57 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వినట్లు చూపారు. మిగిలిన నిల్వలు, కొండలు ఏమయ్యాయనే ప్రశ్నలకు సమాధానం లేదు. రామేశంమెట్టతో సహా ఉమ్మడి జిల్లాలో రూ.వందల కోట్ల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకునేలా సర్వే జరీసేలేదు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణంలో 1,007 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వి కాలువ గట్లపై పోశారు. ఇవ్వడా నిల్వలు లేవు. మట్టికోసం పువ్వర కాలువను సైతం ధ్వంసం చేశారు.

జీడీ పంటకు మద్దతు ధర ఇవ్వాలి

- కెజి జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు మద్దతు ధర తో ప్రభుత్వ మే కొనుగోలు చేయాలి
- పేదలు సొరులో ఉన్న పోడు పొరెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలి
- ఆన్లైన్ సమస్యలు పరిష్కరించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- జీడి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి జీడీ పిక్కలకు కేజీ రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని పోడు పొరెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలని గతంలో పట్టాలు ఇచ్చిన వారి అందరికీ ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యం గిరిజనులు పేదలు మంగళవారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దొర మాట్లాడారు. జీడీ పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి,చెరకు,పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రక టిస్తుందని.కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు మార్కెట్ కొనుగోలు కల్పించక పోవడం ధర కూడా నిలకడగా ఉండక పోవడం జీడిపిక్కుల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత అమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేసారు. జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు. జీడి రైతులను మోసగి స్తున్నారని తెలిపారు ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000/-మాత్రమే చెల్లిస్తున్నారని ఓంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. జీడిపప్పు బస్తా 80 కేజీలు పిక్కులకు 22 కేజీల పప్పు వస్తుందని తెలిపారు మరో 3 కేజీలు ముక్కలు,తొక్కలు ఒక బస్తాకు 50 కేజీలు వస్తాయని. దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19,400/- లు ఆదాయం వ్యాపారులకు వస్తుందన్నారు. ప్రాసెసింగ్ ఖర్చు బస్తాకు రూ.2,000/-లు, రైతుకు చెల్లించే రూ.16,000/- లు కలిపి మొత్తం రూ.18,000/-లు ఖర్చులకు పోగా ఒక బస్తాకు రూ.1900/- లు వ్యాపారులకు మిగులు తుందని తెలిపారు మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ మే కోనుగోలు చేయాలని డిమాండ్ చేసారు,గత అనేక సంవత్సరాలుగా పేదలు గిరిజనుల పోడు పొరెస్టు భూములు సాగుచేసు కుంటున్నారని వారికి పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు గతంలో పట్టాలు మంజూరు చేసిన వారికి ఆన్లైన్ చేయడం లెదన్నారు రీసర్వే చేసిన రైతులకు పాస్ బుక్కులు ఇవ్వకుండా తత్సరాం చేయడంతో రైతులు తహశీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని అవేదన వ్యక్తం చేశారు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం తహశీల్దార్ కు సమర్పించారు.

ఈకార్యక్రమంలో టి,శంకర్ సిహెచ్ చినదేముడు యం ఎర్రునాయుడు జె ఈశ్వర్రావు మాసాద సన్యాసం రావు బి నాగేశ్వరరావు కె రాముడు రాజు తో పాటు అదికసంఖ్యలో గిరిజనులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):- సిపిఎం ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అచ్యుతాపురం మండలంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని, ఎస్సీ జెడ్ కాలనీలో రక్షిత త్రాగునీరు లేదని, ఎరుకువాడ సర్వే నంబర్ 1 బీఫారం పట్టా భూమి సమస్య పరిష్కారం చేయాలని, ఎస్ టి పి సి బార్క్ నిర్వాసితుల సమస్యల పరిష్కరించాలని, ఉపాధి హామీ పనులు కల్పించాలని, గ్రామాల్లో వెంటనే ఉపాధి హామీ పని కల్పించాలని, మత్స్యకారులకు వేటని నిషేధ మృతి వెంటనే ఇన్సూలని, కాలువ్లు కారణంగా చేపలు మృత్యువాత పడుతున్నాయని కాలువ్ల నివారణకు చర్యలు చేపట్టాలని, జగనన్న కాలనీలో మౌలిక పనులు కల్పించాలని, దువ్వుతురు చిన్నపూరి గ్రామాలను తరలించాలని, అర్హులైన వాళ్లందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకరావు మాట్లాడుతూ అచ్యుతాపురం దేశంలోనే పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిందని ఇక్కడ ప్రజలు మాత్రం కష్టాలు దిగమింగుకుంటూ బ్రతుకుతున్నారని వేల ఎకరాలు భూములు పరిశ్రమల కోసం ఇచ్చి సరైన త్రాగునీరు లేక జబ్బులతో ఉన్నారని పరిశ్రమల కాలువ్లుగా వలన భూగర్భ జలాలు కలుషితంతో కిడ్నీ బాధితుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని రోడ్లు త్రాగునీరు మౌలిక సదుపాయాలు సక్రమంగా లేవని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పిందని నేటికీ అర్హులైన వాళ్లకి పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయలేదని చాలా కుటుంబాలకి ఇళ్ల స్థలాలు లేవని ప్రభుత్వం మూడు సెంట్లు స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మిస్తానని వెంటనే అమలు చేయాలని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీఆర్ఎలను మార్చి పనులకు ఆటంకం కలిగించారని ప్రజా సమస్యలు తక్షణం పరిష్కారం చేయకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి లేకుండా ఉందని, తిమ్మరాజుపేటలో ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని పనులు లేకపోతే ప్రజలు ఎక్కడికి పోతారని ప్రభుత్వం పరిశ్రమలు వస్తాయని ఉపాధి కల్పిస్తామని ఒక రంపుడు ఉపన్యాసాలు చెబుతున్నారని స్థానికులకు ఎక్కడ ఉపాధి కల్పించడం లేదని ఉన్న పరిశ్రమలనే తెరిపించడానికి కృషి చేయడం లేదని గోవాడ షుగర్ ఫ్యాక్టరీని మూసివేసి డిక్టనరీ యూనిట్ గా మారుస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎన్నికలకు ముందు ఇదే మాట చెప్పి ఉంటే బాగుండేదని ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కన్వీనర్ రాము మాట్లాడారు. సిపిఎం నాయకులు కె . సోము నాయుడు, తాతయ్యలు, బుద్ధ రంగారావు,అర్.లక్ష్మీ, కృష్ణ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది తాసిల్దార్ కార్యాలయంలోనూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు.

ఏలూరులో ఎమ్మార్పీఎస్ సమీక్షా సమావేశం

ఏలూరు, (విశాఖ సమాచారమ్):- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల సమావేశం బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్, ఇజ్రాయెల్ పేట, ఏలూరులో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ లు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కు క్యాబినెట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మంత్రులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులందరికీ, సామాజిక కోణంలో వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులందరికీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ , జాతీయ, రాష్ట్ర కమిటీల తరఫున కృతజ్ఞతలు చెప్పారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనందోత్సవాలు జరిపారు.

అనంతరం ఉమ్మడి జిల్లాల్లో కమిటీల నిర్మాణంపై, జిల్లాల్లో జరుగుతున్న పరిస్థితులపై సమీక్ష సమావేశం జరిపి త్వరలో జరగనున్న లిమందా కృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రతి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఘనంగా స్వాగతం పలికేందుకు కార్యచరణను రూపొందించడం జరిగింది.

అనంతరం ఏలూరు జిల్లా కమిటీ నిర్మాణంలో భాగంగా కొత్తపల్లి మురళి మాదిగను ఏలూరు జిల్లా అధ్యక్షులుగా ప్రకటించడం జరిగింది.

నాగేంద్ర మాదిగ జిల్లా అధికార ప్రతినిధిగా జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నిక చేయడం జరిగింది. వారు కృష్ణ మాదిగ నాయకత్వంలో చిత్తశుద్ధితో, నిజాయితీగా పనిచేయాలని మీ పాత్రతో సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి పేరెల్లి ఎలీషా మాదిగ, బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ (సీనియర్ నాయకులు), కందుల రమేష్ ఏలూరు జిల్లా అధ్యక్షులు), యార్లగడ్డ రతన్ రాజు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, పల్లి వేణి పైదయ్య పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు), హైమావతి మాదిగ ఏలూరు జిల్లా అధ్యక్షురాలు చౌటుపల్లి విజయ మాదిగ రాష్ట్ర నాయకులు, నక్షత్ర మాదిగ, పసుపులేటి చినబాబు మాదిగ, కనగల శేఖర్ మాదిగ, సిద్దు మాదిగ, బాలం వెంకటేశ్వరరావు, జేమ్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఇది యాక్సిడెంటా? మర్డరా? లేదా క్రైస్తవ సమాజం మీద కత్తి కోత?

రాజమండ్రి, (విశాఖ సమాచారమ్):- మంగళవారం ఉదయం రాజమండ్రి ప్రాంతంలోని దివాన్ చెరువు రూల్లో ప్రముఖ క్రైస్తవ వక్త, రక్షణ టీవీ వేదికగా మంచి డిబేటర్, ప్రసంగికులు, క్రైస్తవ సేవకులైన పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానాస్పదంగా మృతి చెందడం జరిగింది.

తలకు పెద్ద గాయం అవడంతో పాటు, పెదాలు కట్ చేసినట్లు, హెల్మెట్ పెట్టుకున్న అంత పెద్ద గాయం ఎలా అవుతుందని ప్రముఖ క్రైస్తవ సేవకులు ప్రసాదే రెడ్డి తో పాటు యావత్ క్రైస్తవ సమాజం మొత్తం ఢిగ్భ్రాంతికి గురైంది.

మొదట పోలీసు వారు యాక్సిడెంట్ కేస్ కింద ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేస్తాన్నారు. కానీ సమగ్రమైన పూర్తి దర్యాప్తు జరిపిన తర్వాత ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేయవలసిందిగా క్రైస్తవ సమాజం కోరుకుంటుంది.

అలాగే క్రైస్తవుల మీద ఎంతమంది నోరు పారేసుకుంటున్నారో నిన్న కూడా ఎస్సీ గారికి కంప్లైంట్ చేయడం జరిగింది పాస్టర్ ప్రసాద్ రెడ్డి వివరించారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై పోలీసు వారు మీడియా వారు ఈ మరణం వెనుక ఎవరైతే చీకటి కోసంగా ఉన్నారని మా అనుమానం.

పోలీసు వారు సీసీ ఫుటేజ్ తో సహా ఆధారాలు ఇస్తానని దైవ సేవకులు ప్రసాద్ రెడ్డి గారితో చెప్పినట్లు మీడియా ముందుంచారు.

నూకంబిక అమ్మవారి ఆలయంలో వేద ఆశీర్వాదాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- మంగళవారం ఉదయం ఉత్తర నియోజకవర్గం 48 వ వార్డు బర్మా క్యాంప్ లో వున్న శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వాదం చేయించిన 48 వ వార్డు అధ్యక్షులు గొర్ల అప్పారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసనమండలి సభ్యులు, పబ్లిక్ ఎకౌంటు కమిటీ సభ్యులు దువ్వారపు రామారావుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధుసూదన రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టివిస్టియుసి కార్యదర్శి బందర అప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారి ఫోటో, శాలువాతో సత్కరించారు.

పేద ముస్లింలకు వాసుపల్లి ఆర్థిక సాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేద ముస్లిం మహిళకు రంజాన్ ఖర్చులకు రూ. 5000 ఆర్థికసాయం చేశారు. ఆకేలమెట్ట కార్యాలయంలో తన సొంత నిధులతో రూ. 5వేల నగదును వైసిపి ముస్లిం మైనార్టీ నాయకుల సమక్షంలో షేక్ నజీర్ రెహమాతునిషా జబీదా,షేక్ మహబూబ్బీలకు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగనన్న అధికారంలో ఉండి ఉంటే పేద ప్రజలకు అందగా ఉండేదన్నారు. రంజాన్ చేదుకల్లో పేద ముస్లింల కోసం కూటమి ప్రభుత్వంలో కనీసం సంక్షేమ నిధులు కేటాయించలేని దుస్థితిలో ఉందన్నారు. దక్షిణంలో అత్యధికంగా ఉన్న ముస్లిం మైనారిటీలకు ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.

కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా కార్యదర్శి గురజాపు రవి, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ , సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, 30 వార్డ్ అధ్యక్షులు దశమంతులు మాజీకార్యాలరావు, 30వ వార్డ్ ఇన్చార్జ్ దశమంతులు చిన్ని ,పాత్రోజు అర్జున్ ప్రసాద్, వేణు,సాగర్, గంగళ రామరాజు, చింతకాయల వాసు,మహమ్మద్ నాజిమ్, మహమ్మద్ జకీమ్, డాక్టర్ మహమ్మద్ ఖానీం, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ తలహా, మహమ్మద్ అనీస్, మహమ్మద్ అజీజుద్దీన్, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాచారమ్

విప్రాజ్ నిగమ్.. మరో సంచలనం

ఇంటర్నెట్‌డెస్క్: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ కుర్రాడు విప్రాజ్ నిగమ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో తళుక్కున మెరిశాడు. బౌలింగ్‌లో కీలకమైన మార్‌క్రమ్ వికెట్ తీయడంతోపాటు.. బ్యాటింగ్‌లోనూ మెరుపు వేగంతో పరుగులు సాధించాడు. ఫలితంగా దిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో థ్రిల్లింగ్ విజ్ఞరిని సొంతం చేసుకొంది.

విప్రాజ్‌కు ఇది ఐపీఎల్ అరంగేట్రం మ్యాచ్ కావడం విశేషం. తొలి మ్యాచ్‌లోనే జట్టును ఆదుకొని విజయం అందించాడు. 210 లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దిల్లీ 6 దశలో 113 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో 13 ఓవర్‌లో విప్రాజ్ బరిలోకి దిగి కేవలం 15 బంతుల్లోనే 39 పరుగులు సాధించి లఖ్‌నవూ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. రవి బిష్ణోయ్ వంటి అంతర్జాతీయ స్పిన్నర్లను అలవోకగా ఎదుర్కొన్నాడు. ఈక్రమంలో అతుతోష్‌తో కలిసి కీలకమైన 55 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించాడు.

యూపీ టీ20తో వెలుగులోకి..

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విప్రాజ్‌ను ఈసారి జెద్దాలో జరిగిన మెగా వేలంలో దిల్లీ జట్టు రూ.50 లక్షలకు దక్కించుకొంది. ఈ యువ ఆల్‌రౌండర్ 2024 యూపీ టీ20 టోర్నీ సీజన్‌లో మెరుపులు మెరిపించి దిల్లీ ఫ్రాంచైజ్ దృష్టిలోపడ్డాడు. యూపీ ఫాల్కన్స్ తరఫున 12 మ్యాచ్‌లు ఆడి.. 20 వికెట్లు పడగొట్టాడు.

ఇక దేశవాళీలో 2024-25 సీజన్‌లో తొలిసారి ఉత్తరప్రదేశ్ జట్టు అన్ని ఫార్మాట్లకు ఎంపికయ్యాడు. మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, ఐదు లిస్ట్-ఎ గేమ్‌లు, 8 టీ20లు ఆడాడు. పశ్చిమ బెంగాల్‌పై ఆడిన రంజీ మ్యాచ్‌లో నిగమ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు కీలక వికెట్లను పడగొట్టాడు. వీరిలో అంతర్జాతీయ ఆటగాడు ఫ్రిద్మాన్ సాహా కూడా ఉన్నాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా ముఖ్యమైన రెండు వికెట్లు సాధించాడు. మూడు రంజీ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు పడగొట్టాడు. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు కూల్చాడు. 2024 కర్నల్ సింగ్ నాయుడు ట్రోఫీ ఫైనల్‌లో రాణించి అండర్-23 జట్టులో స్థానం పొందాడు.

బ్యాటింగ్ నుంచి లెగ్ స్పిన్నర్‌గా..

2004లో జన్మించిన విప్రాజ్ తొలుత అండర్-19 వరకు బ్యాటర్‌గానే కొనసాగాడు. కానీ, ఆ తర్వాత అతడు క్రమంగా లెగ్‌స్పిన్ బౌలింగ్‌లో రాటుదేలాడని టీమ్‌ఇండియా మిస్టరీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ వెల్లడించాడు. ఐంతిపై చాలా కృషి చేసి.. మంచి టర్నింగ్ సాధించాడన్నాడు. బ్యాటింగ్‌లో కూడా విప్రాజ్ భారీ షాట్లు ఆడటానికి ఏమాత్రం వెనుకంజ వేయడని తెలిపాడు. అతడి పాట్టిన్ సామర్థ్యం చూసి తనకు ఆశ్చర్యం వేసిందని పేర్కొన్నాడు.

43 ఏళ్ల వయసులోనూ ధోని మ్యాజిక్

టీ20 అంటే కుర్రాళ్ల ఆట. అందులో 40 ఏళ్లు పైబడిన ఆటగాడు ఆడడమే అరుదు. కానీ 44వ పడికి చేరువవుతూ కుర్రాళ్లను మించిన చురుకుదనంతో ప్రత్యేకతను చాటుకుంటున్నాడు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని . ముంబయితో తొలి మ్యాచ్ లో మహీ వికెట్ కీపింగ్ నైపుణ్యానికి క్రికెట్ ప్రపంచం అబ్బురపడింది. బ్యాటింగ్‌లోనూ ధోని కొంచెం దూకుడు చూపించాడంటే ఇంకొన్నేళ్లు అతడికి లీగ్‌లో ఎదురులేనట్లే.

ఎప్పుడు బెయిల్స్ లేపేశాడో..

ఐపీఎల్ 18వ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ మధ్య మ్యాచ్. ముంబయి తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ క్రీజులో బాగా కుదురుకున్నాడు. షాట్లు కొడుతున్నాడు. చెన్నై స్పిన్నర్ నూర్ అహ్మద్ బౌలింగ్‌లో కాస్త ముందుకొచ్చి బంతిని ఆడాలని చూశాడు కానీ.. సాధ్యపడలేదు. అయితే క్రీజు వదిలి బయటికి వచ్చిన అతను.. చురుగ్గా స్పందించి వెంటనే వెనక్కి వెళ్లిపోయాడు. కానీ ఆ రెప్పపాటు వ్యవధిలోనే వెనుక బెయిల్స్ లేచిపోయాయి. చెన్నై జట్టు స్టంపింగ్ కోసం అప్పీల్ చేస్తే నిర్ణయం మూడో అంపైర్ వద్దకు వెళ్లింది. రీప్లే చూస్తే సూర్య చాలా కొద్దితేడాలో స్టంపౌటైనట్లు తేలింది. అసలు రీప్లే చూస్తే బంతిని ఎప్పుడు ఆందుకున్నాడో, ఎప్పుడు బెయిల్స్ లేపేశాడో అర్థం కాలేదు వీక్షకులకు.

ధోని రివ్యూ సిస్టం

ప్రపంచ క్రికెట్లో ఎందరో గొప్ప వికెట్ కీపర్లు ఉన్నారు కానీ.. ఇంత చురుకైన స్టంపింగ్స్ ధోనీకే సాధ్యం. అది కూడా 43 ఏళ్ల 259 రోజుల వయసులో అతను ఇలాంటి వేగాన్ని చూపించడం అసామాన్యం. ఈ స్టంపింగ్ అనే కాదు.. మ్యాచ్ మొత్తంలో మహీ వికెట్ కీపింగ్ అద్భుతం. ఇక డీఆర్ఎస్ నిర్ణయాల విషయంలో తన కచ్చితత్వం చూసి మరోసారి 'ధోని రివ్యూ సిస్టం' అనే మాట సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అంతర్జాతీయ క్రికెటకు ధోని ఆరేళ్ల కిందటే దూరమయ్యాడు కానీ.. ఐపీఎల్ కెరీర్‌ను మాత్రం ఒక్కో ఏడాది పొడిగించుకుంటూనే వస్తున్నాడు. మూణ్నాలుగేళ్ల నుంచి అతడి రిటైర్మెంట్ గురించి చర్చ జరుగుతూనే ఉంది. కానీ ఫిటెనెస్, ఫామ్ కాపాడుకుంటూ ఒక్కో సీజన్‌ను ముగిస్తూ వస్తున్నాడు. మునుపటి కంటే ఫిట్‌గా కనిపిస్తున్నాడు మహీ.

పెద్ద వయస్సులు ఉన్నారు కానీ..

ఐపీఎల్‌లో ధోని కంటే పెద్ద వయస్సులు ఆడారు. కానీ వాళ్లు వేరు, ధోనీ వేరు. ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ 45 ఏళ్ల 92 రోజుల వయసులో ఐపీఎల్‌లో ప్రాతినిధ్యం వహించాడు. ప్రవీణ్ తాంబె (భారత్) 44 ఏళ్ల 219 రోజుల వయసులో ఐపీఎల్ ఆడాడు. ముత్తయ్య మురళీధరన్ (శ్రీలంక), ఇమ్రాన్ తాహిర్ (దక్షిణాఫ్రికా) సైతం 42 ఏళ్ల వయసులో ఐపీఎల్ జట్లకు ప్రాతినిధ్యం వహించారు. కానీ వీళ్లందరూ బౌలర్లు. అందులోనూ స్పిన్నర్లు. వయసు పెరిగినా నాలుగు ఓవర్ల పాటు స్పిన్ బౌలింగ్ వేయడం అంత కష్టం కాదు. కానీ తీవ్రమైన పోటీ ఉండే ఐపీఎల్‌లో 20 ఓవర్ల పాటు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ వికెట్ కీపింగ్ చేయడం అంత తేలిక కాదు. ఒక్క క్యాచ్ లేదా స్టంపింగ్ మ్యాచ్ ఫలితాలను మార్చేస్తాయి.

అతనే సీఎస్కే ఆకర్షణ.. కానీ..

సోమవారం దిల్లీతో మ్యాచ్‌లో రిషబ్ పంత్ చివరి ఓవర్లో స్టంపింగ్ వదలేయడం లఖ్‌నవూకు ఓటమి మిగిల్చింది. పంత్ లాంటి యువ వికెట్ కీపర్లే ఇలాంటి తప్పిదాలు చేస్తుంటే ధోని ఈ వయసులోనూ కళ్లు చెదిరే నైపుణ్యం, ఆశ్చర్యపరిచే చురుకుదనంతో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. చెన్నై జట్టుకున్న ఆకర్షణలో మేజర్ క్రెడిట్ ధోనీదే. మహీని జట్టులో కొనసాగించడానికి అట కంటే ఈ ఆకర్షణ చాలు అని సీఎస్కే భావిస్తోంది. కానీ ధోని అటతీరూ మెప్పించాలనే అనుకుంటున్నాడు. అందుకే కష్టపడి ఫిటెనెస్ కాపాడుకుంటున్నాడు. దీనికి తగ్గట్టే వీలైనంతకాలం ఐపీఎల్‌లో ఆడతానని అతను చేసిన ప్రకటన కూడా అభిమానుల్లో ఆశలు నింపింది. మరి ఈ సీజన్లో వికెట్ కీపింగ్‌లో ఇంకా ఇంకెన్ని మెరుపులు చూపిస్తాడో.. బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడో చూడాలి. ఈ ఏడాదే కాదు గతేడాది ఐపీఎల్‌లోనూ ఓ ఫ్లయింగ్ క్యాచ్ పట్టి 'ఏజ్ ఈజ్ జస్ట్ నెంబర్' అని చెప్పకనే చెప్పాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాల్లోకి అమాంతం కుడివైపునకు ఎగిరి రెండు చేతులతో బంతిని అందుకున్న విధానం అభిమానులకు ఇప్పటికీ గుర్తు.

శ్రేయస్‌కు బీసీసీఐ కాంట్రాక్టు ఖాయం

ఇంటర్నెట్ డెస్క్: గత సంవత్సరం శ్రేయస్‌ను బీసీసీఐ... సెంట్రల్ కాంట్రాక్టు జాబితా నుంచి తొలగించింది. కానీ తన అద్భుత ఫామ్‌తో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు భారతకు పలు మ్యాచుల్లో విజయాలు అందించాడు. దీంతో ఈ సీజన్‌లో తిరిగి అతడు సెంట్రల్ కాంట్రాక్టు సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులకు సంబం ధించిన జాబితా విడుదల కావాల్సిఉంది. ఈనేపథ్యంలో క్రీడా పండితులు పలు ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కాంట్రాక్టు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్ .. ఈసారి కచ్చితంగా దక్కించు కునే అవకాశాలే కనిపిస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ అనంతరం రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ సారి ఎ+ కేటగిరిలో స్థానం ఉం డకపోవచ్చు. ఎందుకంటే ఈ విభాగంలో కొనసాగాలంటే ఆటగాళ్లు బిస్టులు, వన్డేల, టీ20లు ఇలా ఈ మూడు ఫార్మాట్లలోనూ ఆడాలి. దీంతో ఈ ముగ్గురు ఎ కేటగిరి కింద బీసీసీఐ కాంట్రాక్టులు పొందనున్నారు.

జస్ప్రిత్ బుమ్రా మాత్రం గత ఏడాది లానే ఈ ఏడాది కూడా ఏ + కేటగిరిని సొంతం చేసుకోనున్నాడు. నిరుడు ఏ కేటగిరిలో ఉన్న రవిచంద్రన్‌అశ్విన్ ఈసారి కాంట్రాక్టు జాబితా నుంచి నిష్క్రమిస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు అతడు రిటైర్మెంట్ ప్రకటించడమే దీనికి కారణం. ఇంగ్లాండ్‌తో టీ 20 సీరీస్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్‌పటేల్ ఈసారి కేటగిరి బి నుంచి ఏ కు వచ్చే అవకాశం ఉంది.

గత సంవత్సరం బీసీసీఐ ఆగ్రహానికి గురై, అనూహ్య పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాడు. ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో తన సమయోచిత బ్యాటింగ్‌తో టీమ్‌ఇండియా విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. దీంతో శ్రేయస్ తిరిగి కాంట్రాక్ట్‌ను పొందడం ఖాయంగా కనిపిస్తోంది. యశస్వి జైస్వాల్ కూడా కేటగిరి బి నుంచి ప్రమోషన్ పొంద అవకాశాలున్నాయి. అకాశ్‌దీప్ , సర్ఫరాజ్‌ఖాన్ కేటగిరి సీ లో స్థానం దక్కించుకోవచ్చు. నితీశ్‌కుమార్ రెడ్డి పేరు కూడా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో కనిపించొచ్చు. శార్దూల్ ఠాకూర్ , రుతురాజ్ గైక్వాడ్ కాంట్రాక్టులో కొనసాగడం సందేహంగానే ఉంది. ఏదేమైనప్పటికీ సెలక్షన్ కమిటీ, ప్రధాన కోచ్‌తో సంప్రదింపుల తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తుది జాబితాను అపెక్స్ కౌన్సిల్ ముందు ఆమోదం కోసం పెట్టనున్నాడు. అప్పుడే అధికారికంగా పూర్తి సమాచారం తెలియనుంది.

పార్లమెంట్‌లో ఛావా మూవీ ప్రదర్శన

దిల్లీ: విక్కీ కౌశల్, రష్మిక మందన్నా కాంబినేషన్‌లో వచ్చిన ఛావా మూవీ సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ లాంగ్వేజ్.. ఆ లాంగ్వేజ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ అదరగొట్టింది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా రూ.700 కోట్ల పైచిలుకు కలెక్షన్లు రాబట్టింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడైన.. శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. పార్లమెంట్‌లో ఛావా సినిమాను ప్రదర్శించాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలోని ఎంపీలంతా చూడాల్సిన సినిమా అని.. వచ్చే గురువారం రోజున ఎంపీలంతా రావాలని ఇప్పటికే అదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వివక్ష పార్టీల ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వారు సినిమా ప్రదర్శన రోజు వస్తారా? రారా? అనే సందిగ్ధత నెలకొంది.

2025 ఫిబ్రవరి 14న విడుదలైన సూపర్ హిట్ సినిమాను రీసెంట్‌గా తెలుగులో కూడా విడుదల చేయగా.. భారీ వసూళ్లను సాధించింది. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. దినేష్ విజన్ నిర్మించారు. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. సుమారు నెల రోజుల తర్వాతే ఓటీటీలోకి ఈ మూవీని తీసుకుని రావాలని ముందుగానే డీల్ జరిగిందట. అయితే ఇటీవల ఛావా మూవీ ఆన్ లైన్ లో దర్శనమిచ్చింది. కొందరు ఈ మూవీని పైరసీ చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు.

గుజరాత్ ఓపెనర్ బట్లర్ కాదు: శుభ్‌మన్ గిల్

ఇంటర్నెట్‌డెస్క్: ఇంగ్లాండ్ హిట్టర్ జోస్ బట్లర్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చేది ఇంకా నిర్ణయించలేదని గుజరాత్ కెప్టెన్ గిల్ వెల్లడించాడు. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా జోస్ బట్లర్ వచ్చే విషయం ఇంకా సందిగ్ధంలోనే ఉంది. ఈ అంశంపై ఆ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇంకా ఓ నిర్ణయానికి రానట్లు తెలుస్తోంది. పంజాబ్ కింగ్స్‌తో నేడు గుజరాత్ జట్టు తలపడనుంది. గతంలో రాజస్థాన్ రాయల్స్‌లో ఉన్నప్పుడు జైస్వాల్‌తో కలిసి బట్లర్ ఇన్నింగ్స్ ప్రారంభించేవాడు. కానీ, గుజరాత్‌లో అతడు కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఈ అంశంపై గిల్ మాట్లాడుతూ "బట్లర్ వంటి ఆటగాడు ఉండటాన్ని ఏ జట్టూ సమస్య అనుకోదు. టీ20 క్రికెట్‌లో ఇంగ్లండ్ కోసం, ఐపీఎల్‌లో అతడు ఎలా ఆడాడో మనం చూశాం. గత సీరీస్‌లో అతడు 3వ స్థానంలో బరిలోకి దిగినట్లున్నాడు. అందుకే.. అతడు ఏ స్థానంలో ఆడతాడన్న అంశంపై మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. ఆయన స్థానంపై ఇంకా మేము ఓ నిర్ణయం తీసుకోలేదు. అది ఆట మొదలయ్యాక తెలుస్తుంది. అతడు దాదాపు 9 ఏళ్ల నుంచి ఐపీఎల్ ఆడుతున్నాడు. వివిధ స్థానాల్లో అతడు ఆడి రాణించాడు. దానిని అసలు సమస్యే అనుకోము" అని పేర్కొన్నాడు. జట్టు పూర్తి ఫిట్‌గా ఉందని.. ఎటువంటి గాయాలు లేవని వెల్లడించాడు.

ఇక బౌలింగ్ దళం గురించి శుభ్‌మన్ మాట్లాడుతూ.. " ప్రతి ఆటగాడు ప్రత్యేకం.. వారి స్కిల్స్ వేరు. అలుగాళ్లను వేరొకరితో పోల్చం. వికెట్లు పడగొట్టడమే సీమర్ల లక్ష్యం. ఈ క్రమంలో షమీని సిరాజ్‌తో భర్తీ చేసినట్లు చూడాలనుకోము. సిరాజ్ తనలానే ఆడాలి" అని పేర్కొన్నారు.

టీ20 ఫార్మాట్‌కు ఇంగ్లాండ్ జట్టులో బట్లర్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. సాల్ట్-డకెట్ జోడీ అక్కడ ఓపెనింగ్ చేస్తోంది. తాజాగా గుజరాత్ జట్టులో కూడా అదే పాత్ర పోషించే అవకాశం ఉంది. ఈ ఏడాది బట్లర్‌ను రాజస్థాన్ జట్టు రిటైన్ చేసుకోకపోవడంతో గుజరాత్ కొనుగోలు చేసింది.

34 ఏళ్ల బట్లర్ ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలవాడు. మొత్తం 106 ఇన్నింగ్స్‌ల్లో 3,582 పరుగులు చేశాడు. 19 అర్ధశతకాలు, ఏడు శతకాలు వీటిల్లో ఉన్నాయి.

గొయెంకా-పంత్ ఫొటో.. వెల్లువెత్తిన మీమ్స్

ఇంటర్నెట్ డెస్క్: విశాఖపట్నం వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ పై లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్ ఓటమి పాలైంది. మ్యాచ్ గెలిచేలా కనిపించిన లఖ్‌నవూ జట్టు ... దిల్లీ బ్యాటర్ అశుతోష్ శర్మ సంచలన ఇన్నింగ్స్‌తో పరాజయాన్ని మూటగట్టుకుంది. లఖ్‌నవూ నిర్దేశించిన 210 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించడంలో దిల్లీ తొలుత తడబడింది. వెంటవెంటనే వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. కానీ ఆఖర్లో అశుతోష్ అపద్బాంధవుడిలా 31 బంతుల్లోనే 66 పరుగులు రాబట్టి దిల్లీకి అద్భుతమైన విజయాన్ని అందించాడు.

ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ , కోచ్ జస్టిన్ లాంగర్, ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకాతో మాట్లాడిన ఫొటోలు బయటికొచ్చాయి. వాళ్లు ఏం మాట్లాడుకున్నారో తెలియదు కానీ... మీమర్స్ మాత్రం సోషల్ మీడియాలో పంత్‌పై పలు మీమ్స్ వదిలారు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ అపజయం పాలవడంతో గత ఏడాది సంజీవ్ గొయెంకా.. కేఎల్ రాహుల్ పై బహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేశాడు. అప్పట్లో అది పెను సంచలనమైంది. తాజాగా పంత్, గొయెంకా మధ్య జరిగిన సంభాషణను మీమర్స్ గతంలో కేఎల్ రాహుల్ ఉదంతంతో పోల్చారు. మరోవైపు, ఆ మధ్య సునీల్ గావస్కర్.. పంత్ ఎంచుకున్న ఓ షాట్‌ను ఉద్దేశిస్తూ స్టుపిడ్.. స్టుపిడ్.. స్టుపిడ్.. అంటూ నిందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ వదాలను పంత్, గోయెంకా మాట్లాడుతున్న ఫొటోకు మీమర్స్ జత పరిచారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.